# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

/manamnews
www.manamnews.com

అమరావతి
సోమవారం
28-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 234
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM


శ్రావణ మాసం, సోమవారం, తిథి : ద్వాదశి సా.06.23 వరకు, నక్షత్రం: ఉత్తరాషాఢ, తె:05.15 వరకు, వర్జ్యం: ఉ.06.14-07.38 వరకు, దుర్ముహూర్తం: మ.12.42-01.31 వరకు, రాహుకాలం: ఉ.07.38-09.11 వరకు



## నేటి పేదలే.. రేపటి ఆర్థికవృద్ధికి చోదకులు

వినియోగదారుల సంరక్షణకు పెద్ద పీట వేయాలి

క్రిప్టో కరెన్సీలపై ఏకీకృత వైఖరి అవసరం..

అభివృద్ధిలో అందరినీ సమభాగస్వాములు చేయడం మన ముందున్న మార్గమం

ఈ సారి భారత్‌లో పండగల సీజన్ ఆగస్టు 23న ప్రారంభమైంది

దేశంలో హరిత ఇంధనంపై దృష్టి సారించాం

బిజినెస్ 20 సదస్సులో ప్రధాని మోడీ


వివరాలు.. 5లో



**1700 గుహలు వెలుగులోకి..**

మేఘాలయలో గుహలను కనుగొన్న వ్యక్తికి ప్రధాని ప్రశంసలు

వివరాలు.. 5లో



**ఢిల్లీ రోడ్లన్నీ సుందరమయం**

వివరాలు.. 5లో



# నేడు నగరిలో సీఎం పర్యటన

నేడు జగనన్న విద్యాదీవెన నగదు జమ

జగనన్న విద్యాదీవెన కార్యక్రమం ప్రారంభం

ఉన్నత విద్య అభ్యసించే వారికి ఆర్థికసాయం

గత ఏడాది మూడవ క్వార్టర్ అమౌంట్‌కి సంబంధించి నగదు తల్లుల ఖాతాల్లోకి

సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన డిప్యూటీ సీఎం నారాయణస్వామి, పెద్దిరెడ్డి, రోజా

**అమరావతి, ఆగస్టు 27 (మనం న్యూస్):**

పేద విద్యార్థులకు చదువు కోసం అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది. ఉన్నత విద్య అభ్యసించే వారికి ఆర్థికసాయం చేస్తూ అండగా నిలుస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. ఏడాదిలో జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన కింద డబ్బులు బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తోంది. ఈ క్రమంలోనే.. తాజాగా విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. నేడు జగనన్న విద్యా దీవెన పథకం నిధులను విద్యార్థుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. జగనన్న విద్యా దీవెన గత ఏడాది మూడవ క్వార్టర్ అమౌంట్‌కి సంబంధించి నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తల్లుల ఖాతాలో నగదును బటన్ నొక్కి జమ చేయనున్నారు. చిత్తూరు జిల్లా నగరి పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నేడు ఉదయం 8.30 నిమిషాలకు తాడేపల్లి నుంచి బయలుదేరి నగరి చేరుకుంటారు. అనంతరం అక్కడ బహిరంగ సభలో ప్రసంగించి జగనన్న విద్యా దీవెన గత ఏడాది

..మిగతా 2లో

## జగనన్న విద్యా దీవెన కార్యక్రమానికి సర్వం సిద్ధం..

ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

ఏర్పాట్లును పర్యవేక్షించిన మంత్రులు, పార్లమెంటు సభ్యులు, కలెక్టర్..



వివరాలు.. 3లో



## ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుకోవాలి

కేరళలోని పౌర్ణమికవు-భద్రకాళి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు

'శివ్ శక్తి' పేరుపై రాద్ధాంతం ఎందుకు?

అంగారక, శుక్ర గ్రహాలపైకి వెళ్లే సత్తా మనకుంది

దేశ అంతరిక్ష రంగ అభివృద్ధే మా లక్ష్యం

నా జీవిత గమనంలో సైన్స్, ఆధ్యాత్మికత రెండూ భాగమే

సైన్స్ బాహ్య సంతృప్తినిస్తే ఆధ్యాత్మికత ఆత్మీయ సంతృప్తినిస్తుంది

ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్

**తిరువనంతపురం/బెంగళూరు, ఆగస్టు 27 :** భారత్‌కు చంద్రుడితోపాటు అంగారక, శుక్ర గ్రహాల పైకి వెళ్లే సత్తా ఉందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చైర్మన్ ఎస్.సోమనాథ్ అన్నారు. అయితే ఈ పరిశోధనల కోసం మరిన్ని పెట్టుబడులు అవసరమని తెలిపారు. చంద్రయాన్ 3 విజయం తర్వాత ఇస్రో ప్రణాళికల గురించి మాట్లాడుతూ ఆయన

..మిగతా 5లో




## ముంబై ఇండియాపై అందరి దృష్టి

ఇండియా కూటమి ఎట్టకేలకు రెండు రోజుల సమావేశం ఖరారు

వచ్చే లోక్‌సభ ఎన్నికలకు సీట్ల సర్దుబాట్ల విషయాలపై చర్చ

ముంబై భేటీలో ప్రధానాంశాలు అవుతాయని అజెండాతో స్పష్టం

5



## కృత్రిమ మేధస్సుతో జగడాలు తీర్చలేరు

5

ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

### మంచిమాట

ఒక్కసారి బట్టలు మాసిపోతే
మనిషి ఎక్కడైనా
కూర్చోవడానికి
సిద్ధపడతాడు. అలాగే నడత
చెడిందంటే ఎలాంటి
పనులు చేయడానికైనా
మనిషి సందేహించడు.

**శుభోదయం**

# నేడు ఎన్టీఆర్ శతజయంతి స్మారక నాణెం విడుదల



రూ.వంద నాణెం విడుదల చేయనున్న రాష్ట్రపతి

రాష్ట్రపతి భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం

హాజరు కానున్న బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా

ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు, పురందేశ్వరి తదితరులు

ఎన్టీఆర్‌తో అనుబంధం కలిగిన పలువురు సీనియర్ నేతలకు ఆహ్వానం

**హైదరాబాద్/అమరావతి, ఆగస్టు 27 (మనం న్యూస్):** తెలుగు ప్రజల ఆరాధ్య నటుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ముద్రించిన రూ.100 స్మారక నాణేన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నేడు విడుదల చేయనున్నారు. ఉదయం 10.30 గంటల నుంచి రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో జరిగే కార్యక్రమంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, సినీ, రాజకీయ రంగాల్లో ఆయనతో కలిసి పనిచేసిన సన్నిహితులు హాజరు కానున్నారు. టీడీపీ ఎంపీలు గల్లా జయదేవ్, కె.రామ్మోహన్నాయుడు, కేశినేని నాని, కనకమేడల రవీంద్రకుమార్,

..మిగతా 2లో

# విమర్శలకు భయపడను

దళితవాడల్లో శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణం చేయించింది నేనే

నాపై తప్పుడు ప్రచారం చేసేవారికి ఇదే నా సమాధానం

ఆరోపణలకు భయపడి మంచి పనులు చేయడం ఆపే వాడిని కాదు..

పోరాటాల నుండి పైకి వచ్చిన వాడిని

టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి



**తిరుమల, ఆగస్టు 27 (మనం న్యూస్):** విమర్శలకు భయపడేవాడిని కాదని, నేను నాస్తికుడిననే విమర్శలు చేసే వారికి ఇదే నా సమాధానమన్నారు టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 17 సంవత్సరాల క్రితమే టీటీడీ ఛైర్మన్ అయిన వ్యక్తిని అని ఆయన అన్నారు. దేవుడి దయతో మతాంతీకరణలు ఆపడానికి 30వేల మందికి కళ్యాణమస్తు ద్వారా సామూహిక వివాహాలు చేయించానని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా.. తిరుమల ఆలయ నాలుగుమాడ వీధుల్లో చెప్పులు వేసుకుని తిరగకూడదనే నిర్ణయం తీసుకుంది నేనే అని ఆయన వ్యాఖ్యానించారు. అన్నమయ్య 600 వర్ధంతి ఉత్సవాలు చేసిందీ నేనే అని ఆయన వెల్లడించారు. దళితవాడలకు శ్రీవెంకటేశ్వర స్వామిని తీసుకుని వెళ్ళి కళ్యాణం చేయించింది నేనే అని భూమన కరుణాకర్ రెడ్డి వివరించారు. నా మీద క్రిస్టియన్ అని నాస్తికుడనని ఆరోపణలు చేస్తున్న వారికి ఇదే నా సమాధానమన్నారు భూమన కరుణాకర్ రెడ్డి. ఆరోపణలకు భయపడి మంచి పనులు చేయడం ఆపే వాడిని కాదని, పోరాటాల నుండి పైకి వచ్చిన వాడిని ఇలాంటి వాటికి భయపడనని భూమన కరుణాకర్ రెడ్డి స్పష్టం చేశారు. తిరుపతిలో జరిగిన మూడు తరాల మనిషి పుస్తకావిష్కరణ సభలో విమర్శలకు

..మిగతా 2లో



## వచ్చే ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలి

పార్టీ నేతలకు లోకేశ్ దిశానిర్దేశం

**చింతలపూడి, ఆగస్టు 27 (మనం న్యూస్):** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన


..మిగతా 2లో

## బాబు హయాంలోనే అరాచక పాలన


చంద్రబాబు దగాకోరు మాటలను ప్రజలు నమ్మరు

ఇసుకపై చంద్రబాబువన్నీ పచ్చి అబద్ధాలు

విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



వివరాలు.. 2లో




## విశాఖలో కుంగిన నూతన బస్ షెల్టర్

**విశాఖపట్నం, ఆగస్టు 27 (మనం న్యూస్):** విశాఖ మహా నగరపాలక సంస్థ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన మోడ్రన్ బస్ షెల్టర్ కుంగింది. జీవీఎంసీ కార్యాలయం ముందు కొత్తగా నిర్మించిన ఆర్టీసీ బస్ షెల్టర్ ఒక్కసారిగా పక్కకు ఒరిగిపోయింది. ఘటన జరిగిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. రూ.4 కోట్లతో విశాఖలో ఇదే తరహా 20 బస్సు షెల్టర్లను జీవీఎంసీ నిర్మించింది. ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినా పట్టుమని నెల రోజులు కూడా పూర్తికాకుండానే కుంగిపోవడం పట్ల నగరవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్ షెల్టర్ల నిర్మాణాలు నాసిరకంగా ఉన్నాయని మండిపడుతున్నారు.

## నేడు నగరిలో సీఎం పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

మూడవ క్వార్టర్ ఫీజు రియంబర్స్‌మెంట్ అమౌంటును తల్లుల ఖాతాలో జమ చేయనున్నారు సీఎం జగన్. ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థులు భోజన, వసతి ఖర్చుల కోసం ఇబ్బంది పడకుండా 'జగనన్న వసతి దీవెన' పథకం కింద ఏటా రెండు వాయిదాలలో ఐటీఐ విద్యార్థులకు రూ. 10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు అభ్యసించే వారికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. డబ్బులను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుంది. ఈ ఏడాదికి సంబంధించిన నగదును నగరిలో జరిగే బహిరంగ సభలో జగన్ విడుదల చేయనున్నారు. మంత్రి రోజా సొంత నియోజకవర్గం నగరిలో సభ జరుగుతుండటంతో దీనిపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది.

## విమర్శలకు భయపను

(మొదటిపేజీ తరువాయి)

ఈ విధంగా సమాధానం చెప్పారు భూమన కరుణాకర రెడ్డి. మరోవైపు, ఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ.. తిరుమల శ్రీవారిపై ఉన్న భక్తి విశ్వాసాలను దెబ్బతీసేలా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు. టీటీడీ నాలుగేళ్లలో చేసిన అభివృద్ధి, భక్తుల వసతుల కల్పనపై నెల రోజుల్లో ప్రదర్శన ఏర్పాటు చేస్తాం అని తెలిపారు.

## వచ్చే ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

యువగళం పాదయాత్ర ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోకి ప్రవేశించింది. ఉమ్మడి కృష్ణా జిల్లా నూజివీడు నియోజకవర్గం నుంచి పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి నియోజకవర్గంలోకి పాదయాత్ర ప్రవేశించింది. వలసపూడి శివారులో లోకేశ్కు ఉమ్మడి కృష్ణా జిల్లా నేతలు ఆత్మీయ వీడ్కోలు పలికారు. పాదయాత్రను విజయవంతం చేసిన కృష్ణా జిల్లా ప్రజలు, పార్టీ నాయకులకు లోకేశ్ కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. నేతలు కలిసికట్టుగా పని చేస్తూ.. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలని దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో మొత్తం 9 రోజుల పాటు విజయవాడ పశ్చిమ, సెంట్రల్, తూర్పు, పెనమలూరు, గన్నవరం, నూజివీడు నియోజకవర్గాల్లో 115 కి.మీ మేర పాదయాత్ర సాగింది. ప్రతీ నియోజకవర్గంలోనూ లోకేశ్కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మిగిలిన 10నియోజకవర్గాల నుంచీ భారీగా జనం తరలి వచ్చి మద్దతు తెలిపారు. పార్టీ కేడర్‌కు ఏ కష్టమొచ్చినా వెన్నంటే ఉంటానని భుజం తట్టి లోకేశ్ భరోసా ఇచ్చారు. బహు నాయకత్వ పోటీ ఉన్న చోట త్వరలోనే అధినేత ఇన్చార్జ్‌ను ప్రకటిస్తారని లోకేష్ తెలిపారు. యువనేతకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ధర్మాజీ గూడెం వద్ద చింతలపూడి నియోజకవర్గంలో పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. రెండు జిల్లాల సరిహద్దు పల్లెలు పసుపుమయమయ్యాయి. వందలాది వాహనాల్లో తరలివచ్చిన కార్యకర్తలు లోకేశ్కు అఖండ స్వాగతం పలికారు. భారీ గజమాలలు, డప్పుల చప్పుళ్లు, బాణసంచా మోతలతో ధర్మాజీగూడెం పరిసరాలు దద్దరిల్లాయి. అడుగడగునా యువనేతకు హారతులు పడుతూ, దిష్టితీస్తూ మహిళలు నీరాజనాలు పట్టారు.

## ఇసుక మాఫియా వల్లే అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది

- మాజీ మంత్రి నక్కా ఆనంద్



అమరావతి, ఆగస్టు 27, మనం న్యూస్ : వైకాపా ఇసుక మాఫియా వల్లే అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి.. 48 మంది ప్రాణాలు బలితీసుకున్నది వాస్తవం కాదా? అని టీడీపీ పొలిటికల్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు ప్రశ్నించారు. ఈ మేరకు మైనింగ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఇచ్చిన ఇసుక ప్రజెంటేషన్కు సమాధానం చెప్పకుండా వైకాపా నేతలు ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ హయాంలో చంద్రబాబు ఇంటి పక్కన ఇసుక దోపిడీ జరిగిందన్న ఆరోపణ పచ్చి అబద్ధమన్నారు. టీడీపీ పాలనలో రూ.వెయ్యికి వచ్చే ట్రాక్టర్ ఇసుక నేడు రూ.5 వేలకు పెరగడం వైకాపా దోపిడీ పాపమేనని ధ్వజమెత్తారు. వైకుంఠపురం రీచ్లో అనుమతికి మించి రెట్టింపునకు పైగా ఇసుక తవ్వారని కోర్టు కమిషన్ నిర్ధారించిందన్నారు. అనధికారికంగా 500 రీచ్లలో 40 కోట్ల టన్నుల ఇసుక తవ్వి.. జగన్ రెడ్డి, పెద్దిరెడ్డి, జే గ్యాంగ్ రూ.40 వేల కోట్ల దోపిడీ చేసిందని ఆరోపించారు. ఇసుక ధరలు నాలుగురెట్లు పెంచడం వల్ల 125 వృత్తుల వ్యాపారాలు దెబ్బతిన్నారని నక్కా ఆనంద్ బాబు పేర్కొన్నారు.

## ఢిల్లీలో హై అలర్ట్..

- మెట్రో స్టేషన్ గోడలపై ఖలిస్థాన్ నినాదాల కలకలం

న్యూఢిల్లీ: ఢిల్లీలోని శివాజీ పార్కు నుండి పంజాబ్ బాగ్ మెట్రో స్టేషన్ గోడలపై ఖలిస్థాన్ తీవ్రవాదుల నినాదాలు కలకలం సృష్టించాయి. ఈ మేరకు ఖిఊఒ సంస్థలోకి వీడియోను కూడా విడుదల చేసింది. మెట్రో అధికారుల నుండి సమాచారాన్ని అందుకున్న వెంటనే అప్రమత్తమైన ఢిల్లీ పోలీసులు అన్ని మెట్రో స్టేషన్ల వద్ద హై అలర్ట్ ప్రకటించారు. ఢిల్లీని ఖలిస్థాన్ గా మారుస్తామని, పంజాబ్ భారత దేశానికి చెందినది కాదని, మోదీ భారతదేశం సిక్కుల నరమేధానికి పాల్పడిందని, ఖలిస్థాన్ రెఫరెండం జిందాబాద్ అని ఎస్ఎఫ్‌జే పేరుతో ఈ నినాదాలను రాశారు దుండగులు. భారత దేశం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన జీ20 సదస్సుకు కొద్దిరోజుల ముందు ఖలిస్తానీలు ఈ దారుణానికి ఒడిగట్టడంతో ఢిల్లీ పోలీసులు భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టం చేసి 450కి పైగా క్విక్ రెస్పాన్స్ టీమ్లను పీసీఆర్ వ్యాన్లు, 50కి పైగా అంబులెన్సులు, ఎయిర్పోర్టు, ప్రగతి మైదాన్, రాజ్ఘాట్ మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో అగ్నిమాపక యంత్రాలతో సహా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. దుండగుల కోసం గాలింపు చర్యలు కూడా చేపట్టారు.

# నేడు ఎన్టీఆర్ శతజయంతి స్మారక నాణెం విడుదల




(మొదటిపేజీ తరువాయి)



వైసీపీ ఎంపీ రఘురామకృష్ణరాజు, పార్టీ స్థాపించినప్పటి నుంచి ఎన్టీఆర్ వెన్నంటి ఉన్న అయ్యన్నపాత్రుడు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, కంభంపాటి రామ్మోహన్రావు, ఎద్దులపల్లి సుబ్రహ్మణ్యం తదితర సీనియర్ నాయకులు, సినీ నిర్మాతలు చలసాని అశ్వినీదత్, దగ్గుబాటి సురేశ్, విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్యతోపాటు సుమారు 200 మంది దాకా అతిథులు పాల్గొననున్నట్లు సమాచారం. చంద్రబాబు, సినీనటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణతోపాటు ఇతర కుటుంబసభ్యులు ఇప్పటికే దిల్లీ చేరుకున్నారు. కృష్ణా జిల్లా నిమ్మకూరులో 1923 మే 28న జన్మించిన ఎన్టీఆర్ స్వయం కృషితో సినీ, రాజకీయ రంగాలపై చెరగని ముద్రవేశారు. చిరస్థాయిగా నిలిచిపోయేలా ఆయన సమాజానికి అందించిన సేవలకు గుర్తుగా శత జయంతి సంవత్సరం సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ ప్రత్యేక రూ.100 నాణేన్ని ముద్రించింది. దీనిపై మార్చి 20న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 44 మిల్లీమీటర్ల చుట్టుకొలతతో ఉండే ఈ నాణేన్ని 50% వెండి, 40% రాగి, 5% నికెల్, 5% జింక్తో రూపొందించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జీవిత విశేషాలతో కూడిన 20 నిమిషాల నిడివి గల లఘుచిత్రాన్ని రాష్ట్రపతి ముందు ప్రదర్శించనున్నారు. అనంతరం రాష్ట్రపతి ముర్ము ప్రత్యేక నాణేన్ని విడుదల చేస్తారు.

**ఓటరు జాబితాలో అక్రమాలపై.. నేడు ఈసీకి బాబు ఫిర్యాదు**

అమరావతి: రాష్ట్రంలో ఓటరు జాబితా తయారీలో భారీగా బయటపడుతున్న అక్రమాలపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సోమవారం ఢిల్లీలో భారత ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నారు. రాష్ట్రపతి భవన్లో ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదల కార్యక్రమం అనంతరం ఆయన ఈసీఐ కార్యాలయానికి వెళ్లనున్నారు. ఓటరు జాబితాలో తెదేపా సానుభూతిపరుల ఓట్లను అడ్డగోలుగా తొలగిస్తూ, వైసీపీ అనుకూలుర ఓట్లను నిబంధనలకు విరుద్ధంగా చేరుస్తున్న ఉదంతాలను ఎన్నికల అధికారులకు ఆధారాలు సహా వివరించనున్నారు. ఇప్పటికే ఉరవకొండ, పర్చూరు, విజయవాడ సెంట్రల్, విశాఖ తదితర నియోజకవర్గాల్లో బయటపడ్డ అక్రమాలపై సాక్ష్యాలను సమర్పించనున్నారు.

## బాబు హయాంలోనే అరాచక పాలన



చిత్తూరు, ఆగస్టు 27 (మనం న్యూస్): ఇసుకపై చంద్రబాబు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నాడని, ప్రభుత్వంపై నిందలు వేయడమే చంద్రబాబు పనిగా పెట్టుకున్నాడని విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు దగాకోరు మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. ఆదివారం మంత్రి పెద్దిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎల్లో మీడియా పథకం ప్రకారం ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తోందని, నిత్యం విషం కక్కుతోందని ధ్వజమెత్తారు. చంద్రబాబును, ఎల్లో మీడియాను ప్రజలంతా చీదరించుకుంటున్నారని చెప్పారు. చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా ఉన్నప్పుడే అరాచక పాలన సాగింది. ప్రత్యర్థి పార్టీల నాయకులను చంపించిన చరిత్ర చంద్రబాబుదే. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే రాజకీయ హత్యలు జరిగాయి. చంద్రబాబు ష్యూరిటీ ఇస్తానంటే జనం నవ్వుకుంటున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. ప్రజలకు మంచి చేయడంలో సీఎం జగన్ కాలి గోటికి చంద్రబాబు సరిపోడు. ఏనాడైనా చంద్రబాబు ఇచ్చిన మాట అమలు చేశాడా. చంద్రబాబుని నమ్మితే మునిగిపోతారని ప్రజలకు తెలుసు అని మంత్రి పెద్దిరెడ్డి పేర్కొన్నారు.

**మహానేత వైయస్ఆర్ పథకాలు దేశానికే ఆదర్శం**

దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ప్రధానంగా వైయస్ఆర్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ వంటి పథకాలు గతంలో ఏ రాష్ట్రంలోనూ అమలు కాలేదని గుర్తుచేశారు. వైయస్ఆర్ తాను ప్రవేశపెట్టిన పథకాలతో కోట్లాదిమంది గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. ఉచిత విద్యుత్ ఫైల్‌పై చంద్రబాబు దుష్ప్రచారం చేశారని, కరెంట్ తీగలపై బట్టలు ఆరేసుకోవాలని అవహేళనగా మాట్లాడారని గుర్తుచేశారు. వైయస్ఆర్ చెప్పిన మాట ప్రకారం ఉచిత విద్యుత్ ఫైల్పై మొదటి సంతకం చేసి ఉమ్మడి రాష్ట్ర రైతాంగానికి ఉచిత విద్యుత్ అందించారని చెప్పారు. ఈరోజుకీ రైతాంగమంతా వైయస్ఆర్‌కి నీరాజనాలు పలుకుతున్నారన్నారు.



## సిద్ధవటం నాగయ్యకు శుభాకాంక్షలు

- తి.తి.దే ఉద్యోగుల సంఘం నాయకులు

తిరుపతి, ఆగస్టు 27, మనం న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండల సభ్యులుగా ఎన్నికైన సిద్ధవటం నాగయ్యను తితీదే ఉద్యోగ సంఘం నాయకులు, నాయి బ్రాహ్మణులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానముల పాలకమండలి సభ్యులు,ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సిద్ధవటం యానాదయ్య ని విజయవాడలోని వారి నివాసం వద్ద కలసి శుభాకాంక్షలు తెలియచేసిన తి.తి.దే ఉద్యోగుల సంఘం నాయకులు వంకీపురం పవన్, కొప్పర్తి శివ, తి.తి.దే కళ్యాణకట్ట సంఘం అధ్యక్షులు కొప్పర్తి వెంకటసుబ్బయ్య (చిన్ని),మరియు తిరుపతి నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షులు గుండ్లూరు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాష్ కోసమే తీహార్ నుంచి టీటీడీ బోర్డుకి..

- తెలుగుదేశం పార్టీ ఆరోపణ



తిరుపతి ప్రెస్ క్లబ్, ఆగస్టు 27, మనం న్యూస్ : ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిలో ధనమే ధ్యేయంగా తీహార్ జైల్లో లిక్కర్ మాఫియాలో నిందితులుగా ఉన్న వారికి టిటిడి పాలకమండలి లో సభ్యులుగా అవకాశం ఇవ్వడం దారుణమని తెలుగుదేశం పార్టీ నేతలు నరసింహ యాదవ్, ఊక విజయ్ కుమార్, చినబాబు, ఆర్సి మునికృష్ణ , గంధం బాబు, చేజర్ల మనోహర్ ఆచారి, శ్రీనివాసులు, యశ్వంత్ లు ఆరోపణలు చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆదివారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ వైకాపా పాలనలో గత టీటీడీ బోర్డు మెంబర్ల ఎంపికలో 80 మంది వరకు జంబో జట్టు ను ఏర్పాటు చేస్తే న్యాయస్థానం 30 మంది మాత్రమే సభ్యులుగా ఉండా లంటూ ఆజ్ఞలు జారీ చేయడంతో. కొంతవరకు దోపిడి దారుల పీడ తగ్గిందన్నారు. నేడు అదే కోవలో దొంగలతో పాలకు మండలి నింపాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. గతంలో శ్రీవారితో పెట్టుకున్న వారు ఏమయ్యారో జరిగిన చరిత్ర చెబుతుందన్నారు. నేడు కూడా అదే దొంగ ధోరణితో వ్యవహరిస్తే వెంకన్నే వారికి తగిన శాస్త్రి చేస్తారని హెచ్చరించారు.

## పెళ్లి దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ, తదితరులు



కుప్పం, ఆగస్టు 27, మనం న్యూస్: కుప్పం మండలం సంబంధించి కంగుంది పంచాయతీ కి చెందిన పెళ్ళి దంపతులను ఎమ్మెల్సీ శ్రీకాంత్ మరియు నియోజకవర్గ ఇంచార్జి పి ఎస్ .మునిరత్నం, నియోజకవర్గ విస్తరణ కమిటీ కన్వీనర్ సురేష్ బాబు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోకంగుంది సర్పంచ్ సంపూర్ణ దనశేఖర్ ,వైస్ సర్పంచ్ వసంత తిరుపతి, యూనిట్ ఇంచార్జి దివాకర్, పార్టీ అధ్యక్షుడు షరీఫ్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యేంద్ర శేఖర్, మాజీ సర్పంచ్ గోపీనాథ్,మాజీ తిరుపతి గంగమ్మ మాజీ చైర్మన్ రవి చంద్ర బాబు, నియోజకవర్గ విస్తరణ కమిటీ సభ్యులు చిన్నతంబీ, నియోజకవర్గ ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ రాజేంద్ర, ఏ శ్రీనివాసులు, ప్రాథమిక పాఠశాల చైర్మన్ రాజేంద్ర, కె బి ఆర్ముగం, రమేష్, గణేష్, మంజునాథ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు

## గన్నవరం చేరుకున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా



గన్నవరం, ఆగస్టు 27, మనం న్యూస్ : ఖమ్మంలో భాజపా బహిరంగ సభ నేపథ్యంలో.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. అమిత్ షాకు ఏపీ హోంమంత్రి తానేటి వనిత, అధికారులు, భాజపా నేతలు స్వాగతం పలికారు. అనంతరం గన్నవరం నుంచి హెలికాప్టర్లో ఆయన ఖమ్మంకు బయలుదేరి వెళ్లారు. తెలంగాణలో భారాసకు తామే ప్రత్యామ్నాయం అంటూ చెప్పుకొస్తున్న భారతీయ జనతా పార్టీ ఇందుకు అనుగుణంగా సత్తా చాటేలా ఖమ్మం గడ్డ నుంచి శాసనసభ ఎన్నికలకు సమరశంఖం పూరించేందుకు సర్వసన్నద్ధమైంది. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో భాజపాకు బలం లేదన్న వ్యాఖ్యలను తిప్పికొట్టడమే లక్ష్యంగా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. ఈ క్రమంలో ఖమ్మంలో 'రైతు గోస- భాజపా భరోసా' పేరిట భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసింది. కాసేపట్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.

## బాబు మేనిఫెస్టోకి గ్యారంటీ లేదు

- ఎంపీ మిథున్ రెడ్డి

దేశంలో ఏ సర్వే చూసిన ఏపీలో వై ఎస్సార్ కాంగ్రెస్సే విజయం అని చెబుతున్నాయని వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. చంద్రబాబు మాత్రం సీ ఓటర్ ప్రకటించని సర్వేని ప్రచారం చేసుకుంటున్నారు. బోగస్ సర్వే అంకెలతో చంద్రబాబు తృప్తి పడుతున్నారు. సీ ఓటర్ సర్వే నివేదికను ఎక్కడైనా ప్రకటించిందా..? చంద్రబాబు చూపించాలి. చంద్రబాబు ష్యూరిటీని ని జనం నమ్మే పరిస్థితి లేదు. చంద్రబాబు మేనిఫెస్టోకి గ్యారంటీ లేదు'' అంటూ మిథున్రెడ్డి వ్యాఖ్యానించారు.

## మిథున్ రెడ్డిని కలిసి బొకే అందించిన వైసీపీ నాయకులు



బంగారుపాల్యం, ఆగస్టు 27, మనం న్యూస్ : తిరుపతి లో లోక్ సభ ప్యానల్ స్పీకర్ మిథున్ రెడ్డి అన్నగారి స్వగృహం నందు జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ మండల కన్వీనర్ పాలేరు రామచంద్ర రెడ్డి, వైస్ ఎంపిపి శిరీష్ రెడ్డి మరియు చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులు శరత్ రెడ్డి బంగారుపాళ్యం ముస్లిం మైనారిటీలు లోక్సభ ప్యానల్ స్పీకర్ ఎంపీ మిథున్ రెడ్డికి కలిసి షాది మహల్ శంకుస్థాపన కొరకు ఆహ్వానించడం జరిగింది. గతంలో ఎంపీ మిథున్ రెడ్డి చిత్తూరు జిల్లా ఎంపీ రెడ్డప్ప గారి నిధులలో 50 లక్షలు ఎంపీ నిధుల ద్వారా మంజూరు చేయడం జరిగింది. షాది మహల్ శంకుస్థాపన తేదీ అక్టోబర్ నెల 25వ తేదీ ఎంపీ మిథున్ రెడ్డి గారు చిత్తూరు జిల్లా ఎంపీ రెడ్డప్ప గారు, పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు గారు వచ్చి ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొంటామని తెలపడం జరిగింది. మండల నాయకులు మరియు మండల ముస్లిం నాయకులు అందరూ కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డ్ సెక్రటరీ షేక్ ఫిరోజ్ అహ్మద్ (అన్ను)మార్కెట్ వైస్ చైర్మన్ సర్దార్ మసీద్ ముత్తువల్లి నూర్ అహ్మద్, జడ్పిటిసి సోమశేఖర్, మండలం మైనార్టీ అధ్యక్షుడు హిద్దు, మండల సేవాదళ్ అధ్యక్షుడు షంషీర్, నాయకులు ప్రకాష్ రెడ్డి, పాలాక్షి రెడ్డి, ఈశ్వర్ రెడ్డి,జగదీష్ మైనార్టీ నాయకులు చాను, మున్నా, లాలు, సుహేల్, గౌస్, సేటు, ముబారక్, బలిజిపల్లి బాబు, బడా రాజా మైనార్టీ సోదరులు అందరు కలిసి పాల్గొనడం జరిగింది.

## నేడు సీఈసీతో వైయస్ఆర్‌సీపీ ఎంపీల సమావేశం

న్యూఢిల్లీ: ఈనెల 28వ తేదీన వైయస్ఆర్ సీపీ ఎంపీల బృందం సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ (సీఈసీ)తో భేటీ కానుంది. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు కేంద్ర ఎన్నికల సంఘం అపాయింట్మెంట్ ఇచ్చింది. ఈనెల 28న సాయంత్రం 4.30 గంటలకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి నేతృత్వంలో ఎంపీల బృందం సీఈసీతో సమావేశం కానుంది. ఓటర్ల జాబితాపై తెలుగుదేశం పార్టీ దుష్ప్రచారాన్ని సీఈసీ దృష్టికి తీసుకెళ్లనున్నారు. అదే విధంగా టీడీపీ హయాంలో చేర్చిన దొంగ ఓట్లపై ఫిర్యాదు చేయనున్నారు.

## డిగ్రీ ఆరవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో విద్యార్థులు ప్రభంజనం

కుప్పం, ఆగస్టు 27, మనం న్యూస్ : ఎస్వీ యూనివర్సిటీ విడుదల చేసిన సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని కళాశాల చైర్మన్ శాంతా నాగరాజు తెలిపారు బి కాం సి ఏ నందు సి .జీవిత 9.02, న పిజు 8.99, ప్రణిత 8.89, బీబీ ఏ నందు శ్రావ్య 8.70, సౌఖ్య 8.58, రోహిత్ కృష్ణ 8.53, మార్కులతో కళాశాలలో మొదటి స్థానంలో నిలిచి యూనివర్సిటీ స్థాయి ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల చైర్పర్సన్ శాంతా నాగరాజు, ప్రిన్సిపల్ సుధారాణి మరియు అధ్యాపకులు అభినందించారు.

# పనులను పర్యవేక్షించిన మంత్రులు, కలెక్టర్

- విద్యా రంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి
- నగరి నియోజకవర్గం నుండి జగనన్న విద్యా దీవెన కార్యక్రమం ను లాంఛనంగా ప్రారంభించడం సంతోషకరం
- ఎన్నికల హామీలను 99 శాతం పూర్తి చేశాం
- ఈ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు
- రాష్ట్ర విద్యుత్, అటవీ, శాస్త్ర సాంకేతిక, భూ గర్భ గనుల శాఖ మంత్రి





చిత్తూరు/నగరి, ఆగస్టు 27, మనం న్యూస్ : విద్యా రంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి పలు సంస్కరణలు చేపట్టి విద్యా రంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న గౌ.రాష్ట్రముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి అని రాష్ట్ర విద్యుత్, అటవీ, శాస్త్ర సాంకేతిక, భూ గర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్ది రెడ్డి రామచంద్రా రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 28 న జగనన్న విద్యా దీవెన ఏప్రిల్– జూన్ 2023 త్రై మాసిక లబ్ధిని రాష్ట్ర వ్యాప్తంగా చిత్తూరు జిల్లా నగరి నుండి లాంఛనంగా ప్రారంభించనున్న నేపథ్యంలో ఆదివారం బహిరంగ సభ, హెలిప్యాడ్ వద్ద శరవేగంగా జరుగుతున్న ఏర్పాట్లను డిప్యూటీ సి ఎం కె. నారాయణ స్వామి, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి, రాష్ట్ర సాంస్కృతిక మరియు యువ జనాభివృద్ధి శాఖ మంత్రి ఆర్కే రోజా, చిత్తూరు ఎం పి రెడ్డెప్ప, ముఖ్యమంత్రి పర్యటనల ప్రభుత్వ సలహాదారు మరియు ఎమ్మెల్సీ తలశీల రఘురాం, జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, ఎస్పీ వై. రిశాంత్ రెడ్డిలతో కలసి పరిశీలించారు.వీరితో పాటు ఎంఎల్‌సి భరత్, తంబళ్లపల్లి, సత్య వేడు శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి, ఆదిమూలం, డిఆర్ఓఎన్. రాజశేఖర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్, అటవీ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 28న చిత్తూరు జిల్లా నగరి నుండి జగనన్న విద్యాదీవెన ఏప్రిల్– జూన్ 2023 త్రై మాసికానికి సంబంధించి ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేసే రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని మంత్రులు, శాసన సభ్యులు, ముఖ్యమంత్రి పర్యటనల సలహాదారు, జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుని విజయవంతానికి కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నియోజకవర్గ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపుతుందని తెలిపారు. ఎన్నికల హామీలను 99 శాతం పూర్తి చేశామ ని, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల యందు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. విద్యా రంగ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, నాడు – నేడు తదితర కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ ఈ చంద్రశేఖర రెడ్డి, జెడ్‌పి సిఈఓ ప్రభాకర్ రెడ్డి, డిపిఓ లక్ష్మి,డిపిఎంఓ షణ్ముగం, నగరి, కుప్పం ఆర్‌డిఓలు సుజన, శివయ్య, నగరి తహశీల్దార్ చంద్ర శేఖర్ రెడ్డి, ఎంపిడి ఓలీలామాధవి, మున్సిపల్ కమిషనర్ వెంకట రమణా రెడ్డి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు ప్రారంభం



తిరుమల, ఆగస్ట్ 27, మనం న్యూస్: తిరుమలశ్రీవారిఆలయంలోపవిత్రోత్సవాలు ఆదివారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పవిత్ర ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారిని పవిత్ర మండపంలోని యాగశాలకు వేంచేపుచేశారు. అక్కడ హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుంగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు పంచసూక్తాలను పఠించారు. ఆ తర్వాత పవిత్ర ప్రతిష్ఠ జరిగింది. మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లకు విశేష సమర్పణ చేశారు. అనంతరం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ కారణంగా ఆలయంలో కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంత్రిని కలిసిన బొప్పేను అందిస్తున్న జిల్లా ఉపాధ్యక్షులు



చిత్తూరు, ఆగస్టు 27, మనం న్యూస్ : జిల్లా పెద్దాయన మంత్రి పుంగనూరు శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కలసిబొప్పను చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు మా సముద్ర శరత్ రెడ్డికి జిల్లా ఉపాధ్యక్షుడు పదవి ఇవ్వడం ఉపాధ్యక్షులు తెలిపారు.నన్ను నమ్మి నాకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి. జిల్లా పెద్దాయన రామచంద్రారెడ్డి మంత్రివర్లు. ఎంపీ పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డికి నాకు పదవి ఇచ్చినందుకు త్వరలో రానున్న 24.ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రుడికి. మిథున్ రెడ్డికి కనుక ఇస్తామని తెలిపారు. నా తోటి వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యులందరినీ కలుపుకుపోయి పార్టీ కోసం పనిచేస్తామని తెలిపారు. మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి. తిమ్మేజి పల్లి వైయస్సార్ పార్టీ యువ నాయకుడు మాజీ సర్పంచి ప్రకాష్‌రెడ్డి. వైయస్సార్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జగదీష్. కట్టప్ప పల్లి వైయస్సార్ పార్టీ యువ నాయకుడు కరుణాకర్. పలుర్ వైయ స్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహా శక్తి కార్యక్రమానికి ప్రజలు అపూర్వ స్పందన

- గాలి మురళి నాయుడు



తొట్టంబేడు, ఆగస్టు 27, మనం న్యూస్: మండలంలోని పెద్ద కన్నలి, బసవయ్యపాళ్లెం గ్రామ పంచాయతీ నందు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టినటువంటి మినీ మేనిఫెస్టో నీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో మహా శక్తి గాలి. మురళి నాయుడు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టో లోని విషయాలను ఇంటింటికి వెళ్లి మేనిఫెస్టో కరపత్రాలు పంచుతూసంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీగా ఇవ్వబడునని ఆడబిడ్డ నిధి కింద ప్రతి ఇంటిలో ఎంతమంది ఆడబిడ్డలు ఉన్న ప్రతి ఒక్కరుకు సంవత్సరముకు 15 వేల రూపాయలు ఇవ్వబడును అని అన్నారు.18 సంవత్సరములు నుండి 59 సంవత్సరముల వరకు మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తామన్నారు. రైతన్నలకు సంవత్సరానికి 20వేల రూపాయలు ఇవ్వబడునన్నారు.బీసీలకు ప్రత్యేక చట్టము కల్పిస్తామన్నరు.ఇవి జరగాలంటే రాగల 2024 సంవత్సరం ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి మన నారా చంద్రబాబునాయుడు ని ముఖ్యమంత్రిని చేసుకొని శ్రీకాళహస్తి నియోజకవర్గం నందు బొజ్జల సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుని మనకున్న సమస్యలు తీర్చుకోగలమని తెలుపుతూ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు,రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, క్లస్టర్ ఇంచార్జి మునిరాజా నాయుడు, ప్రతాప్ రెడ్డి,జయచంద్ర నాయుడు,వెంకట సుబ్బయ్య, కమల్ కుమార్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గాలి కృష్ణవేణి,పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి, చింత గింజల సునీల్,బి.సి సెల్ రాష్ట్ర కార్యదర్శి రేణుకమ్మ,రమణమ్మ, శ్రీలక్ష్మి, బాలాజీ రెడ్డి,ప్రజలు పాల్గొన్నారు.

## టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులుగా ముగ్గురు ప్రమాణ స్వీకారం







తిరుమల, ఆగస్ట్ 27, మనం న్యూస్: టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులుగా ఆదివారం ముగ్గురు సభ్యులు శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. నలుగురు ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిపి మొత్తం 28 మందితో టీటీడీ బోర్డు ఏర్పాటైన విషయం తెలిసిందే. వీరిలో తుడ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎక్స్ అఫీషియో సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు. అలాగే ధర్మకర్తల మండలి సభ్యులుగా సుదర్శన్ వేణు, నెరుసు నాగసత్యం ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలో స్వామివారి సన్నిధిలో టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. స్వామివారి దర్శనానంతరం బోర్డు సభ్యులకు రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని జేఈవో వీరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే డా.చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,డెప్యూటీ ఈవోలు లోకనాథం,గోవిందరాజన్, హరీంద్రనాథ్,విజివో బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా దీవెన కార్యక్రమానికి సర్వం సిద్ధం

- ముస్తాబైన సభా వేదిక
- ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు ను పూర్తి చేసిన జిల్లా యంత్రాంగం
- ఏర్పాట్లును పర్యవేక్షించిన గౌ. మంత్రులు, పార్లమెంటు సభ్యులు, కలెక్టర్





చిత్తూరు,ఆగస్టు 27, మనం న్యూస్ :ఈ నెల 28న జగనన్న విద్యా దీవెన ఏప్రిల్ – జూన్ 2023 త్రైమాసిక లబ్ధిని చిత్తూరు జిల్లా నగరి నుండి రాష్ట్ర స్థాయి కార్యక్రమం ను లాంఛనంగా ప్రారంభించ నున్నరాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి పగడ్బందీ ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పూర్తి చేసింది. సభా వేదిక, హెలిప్యాడ్ వద్ద పటిష్టంగా గ్యాలరీల నిర్వహణ, తాగునీటి సదుపాయం తదితర ఏర్పాట్లు, గ్రీన్ రూమ్ తో పాటు ఇతరత్రా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. బహిరంగ సభ వద్ద మరియుహెలిప్యాడ్ వద్ద జరుగు తున్న పనులను గౌ. మంత్రులు డిప్యూటీ సీఎం కే. నారాయణస్వామి, రాష్ట్రఅటవీ, విద్యుత్, పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక మరియు యువజనాభివృద్ధి శాఖ మంత్రి ఆర్కే రోజా, రాజంపేట చిత్తూరుపార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి,ఎన్. రెడ్డప్ప,జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు,జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, ఎస్పీ వై. రిశాంత్ రెడ్డి, ముఖ్యమంత్రి పర్యటనలప్రభుత్వ సలహాదారు మరియు ఎమ్మెల్సీ తలశీల రఘురాం, ఎంఎల్ సిలు భరత్, సిపాయి సుబ్రహ్మణ్యశ్రీ, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, సత్యవేడు శాసనసభ్యులు ఆదిమూలం, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌లు పరిశీలించారు. బహిరంగ సభ వద్ద ఎల్ఈడి స్క్రీన్,బ్యారికేడింగ్, సీటింగ్ అరేంజ్మెంట్, సభకు వచ్చే ప్రజలకు త్రాగునీటి వసతి శానిటేషన్ ఏర్పాట్లు ను పరిశీలించారు.

## దేశ సమగ్రత సమైక్యత కోసమే ఉమ్మడి పౌర స్మృతి

- ప్రముఖ జర్నలిస్ట్ రాకా సుధాకర్ వెల్లడి




తిరుపతి, ఆగస్టు 27, మనం న్యూస్: దేశంలో అందరికీ ఒకే విధమైన చట్టం అమలులో ఉండాలని ప్రముఖ జర్నలిస్ట్ రాకా సుధాకర్ పేర్కొన్నారు. ఆదివారం తిరుపతి సంస్కృత విద్యాపీఠంలో సమలోచన అనే సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి పౌరస్మృతి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా రాకా సుధాకర్ మాట్లాడుతూ 19 47లో స్వాతంత్రం అనంతరం ఈ దేశంలో రావలసిన ఉమ్మడి పౌరస్మృతి చట్టం నేడు 76 సంవత్సరాల తర్వాత ఆలస్యంగా వస్తోందని ఆవేదన చెందారు.ఈ చట్టం ఒక మతానికో ఒక వర్గానికి పరిమితమైంది కాదని తెలిపారు.ఒకే దేశం ఒకే ప్రజ ఒకే చట్టం అనే రీతిలో ఈ దేశ భవిష్యత్తు కోసం సమైక్యత కోసం ఉమ్మడి పౌరస్మృతి చట్టం నేడు రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. దీనికి ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలపాలన్నారు.ఈ దేశం అభివృద్ధి చెందాలంటే అన్ని వర్గాల ప్రజలు ఏకతాటిపై వచ్చి భరతమాత సుఖశాంతుల కోసం ప్రతి ఒక్కరూ చేయి చేయి కలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ న్యాయవాది ఎం.నాగరాజు మాట్లాడుతూ ఒకే దేశం ఒకే చట్టం ఉండాలని వేర్వేరు వర్గాల వారికి అనేక రకాలుగా చట్టాలు ఉండటం సమంజసం కాదని పేర్కొన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో సమాలోచన సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అశోక్, జిల్లా కన్వీనర్ డాక్టర్ మార్గాని సోమశేఖర, జిల్లా సమాలోచన మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ లక్ష్మీ ప్రియ, డాక్టర్ దత్తాత్రేయ, దొమ్మరాజు సురేష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు, ఈ సందర్భంగా పలువురు మేధావులు వివిధ వర్గాల వారు ఉమ్మడి పౌరస్మృతిపై అడిగిన ప్రశ్నలకు అతిథులు సమాధానాలు ఇచ్చారు.

## చిత్రార్చన పుస్తకావిష్కరణ



తిరుపతి, ఆగస్టు 27, మనం న్యూస్: కవిత్వము, సాహిత్యము వంటిదే చిత్రకళ కూడా అని పలువురు వక్తలు చిత్రకళాకారుని భత్తుల అర్చనను అభినందించారు. గృహిణిగా ఉంటూ తీరిక సమయంలో నిర్మల్ పెయింటింగ్ సాధన చేస్తున్న ఔత్సాహిక కళాకారుని, భత్తుల అర్చన చిత్రించిన పెయింటింగ్స్‌తో కూడిన పుస్తకం చిత్రార్చన ఆవిష్కరణ సభ ఆదివారం ఉదయం స్థానిక ప్రైవేటు హోటల్లో జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ వెంకటేశ్వర శిల్ప శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ కె. వెంకటరెడ్డి మాట్లాడుతూ అర్చన పెయింటింగ్స్ చక్కగా ఉన్నాయని, ఇవి మరింత ప్రాచుర్యం పొందవలసిన చిత్రాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఇంకా పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించి,తొలి ప్రతిని తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష కు అందజేశారు. ఇంకా తుడా కార్యదర్శి శ్రీమతి లక్ష్మి, సీనియర్ పాత్రికేయులు, కథా రచయిత ఆర్.ఎం ఉమామహేశ్వర రావు ఆత్మీయ అతిథులుగా పాల్గొని చిత్రకారిణి అర్చనను అభినందించారు. కాగా తన శ్రీమతి అర్చన అభిరుచిని గుర్తి, చక్కగా ప్రోత్సహించి, పుస్తక రూపంలో కూడా ప్రచురించిన సీనియర్ పాత్రికేయులు శివప్రసాదును అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ శిరీష మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తిలోనూ కళాహృదయం ఉంటుందని. సంగీత సాహిత్యాల వంటిదే చిత్రీకరణ కూడా అని పేర్కొన్నారు. అంతర్గత భావాలను వ్యక్తీకరించడానికి చిత్రకళను ఎంచుకుని కృషి చేస్తున్న అర్చన మరిన్ని చక్కటి చిత్రాలను రూపొందించాలని శ్రీలక్ష్మి ఆశాభావం వ్యక్తం చేశారు. శివప్రసాదు, అర్చన దంపతుల అన్యోన్యత ఈ పుస్తకం ద్వారా వెలుగు చూసిందని. పుస్తకాన్ని అందంగా రుపుందించరని ఉమా మహేశ్వర రావు పేర్కొన్నారు. డాక్టర్ మనవ గంగాధర ప్రసాద్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో రాయలసీమ పరిరక్షణ సమితి అధ్యక్షులు నవీన్ కుమార్ రెడ్డి, అరసం అధ్యక్ష కార్యదర్శులు యువశ్రీ మురళి, నెమిలేటి కిట్టన్న, కథా రచయిత పేరూరు బాలసుబ్రమణ్యం, తిరుపతి ఆర్ట్ సొసైటీ బాలసుబ్రమణ్యం, డాక్టర్ వి కాంతారావు, ఎస్ వి సంగీత కళాశాల అధ్యాపకులు సురేష్ బాబు, పలువురు పాత్రికేయులు, కళాభిమానులు పాల్గొన్నారు.

## బీసీలకు అత్యున్నత పదవులు ఇచ్చింది

- జగనన్నే చంద్రబాబు కాదు
- ఆర్కాడు శంకర్



శ్రీకాళహస్తి, ఆగస్టు 27, మనం న్యూస్: బీసీలకు అత్యున్నత పదవి రాజ్యసభ సభ్యులుగా ఒకేసారి ఇద్దరికీ ఇచ్చిన చరిత్ర ప్రియతమ ముఖ్యమంత్రి జగనన్నకే సాధ్యమని శ్రీకాళహస్తి వైస్సార్సీపీ పట్టణ బీసీ విభాగ అధ్యక్షుడు ఆర్కాడు శంకర్ పత్రిక ముఖంగా తెలియజేశారు. నిన్నటి దినం తెలుగుదేశం బీసీ నాయకులు టీటీడీ ధర్మకర్తల మండలి నియమకంపై ఆరోపణలను ఖండిస్తూ ప్రస్తుత టీటీడీ పాలకమండలి సభ్యుల్లో నాయి బ్రాహ్మణులకు శాశ్వత సభ్యులుగా అవకాశం కల్పిస్తూ ప్రస్తుత ధర్మకర్తల మండలిలో కడప జిల్లాకు చెందిన యానాదయ్య ని యమించడం జరిగింది. గతంలో నాయి బ్రాహ్మణులను తిట్టించిన చరిత్ర చంద్రబాబు ఐతే ప్రస్తుతం నాయి బ్రాహ్మణులకు ఉన్నత పదవులు అవకాశం కల్పించిన చరిత్ర మా జగనన్నకి సాధ్యం, గత14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఒక బీసీని కూడా రాజ్యసభకు పంపనిదు ర్మార్గుడు చంద్రబాబు నాయుడు 56 కుల కార్పొరేషన్లు, క్యాబినెట్లో 9 మంది బీసీలకు రాష్ట్రంలోని ప్రాముఖ్యత ఉన్న అనేక పదవులు బీసీలకు జగనన్న పాలనలోనే దగ్గిందని శ్రీకా ళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మసూద్ రెడ్డి మన నియోజకవర్గంలో బీసీ అయిన డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం జగనన్న ఆశీస్సులతో ఎమ్మెల్సీ పదవి ఇప్పించి బీసీలకు ప్రాముఖ్యత కల్పించారని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విమర్శించే స్థాయి తెలుగుదేశంలోనే బీసీ నాయకులకు లేదని దీనిపై బహిరంగ చర్చకు రావాలని సవాలు విసిరారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి భూమన్

- మూడు తరాల మనిషి భూమన్‌పై ప్రశంసల జల్లు
- భూమన్ ఆదర్శ ప్రాయుడన్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి

తిరుపతి, ఆగస్టు 27, మనం న్యూస్: భూమన్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని పలువురు ప్రశంసల జల్లు కురిపించారు. సమాజ హితం కోసం అనేక ఉద్యమాలను చేసిన గొప్ప సంఘసంస్కర్తగా పేర్కొన్నారు.మూడు తరాల మనిషి భూమన్. పుస్తక ఆవిష్కరణ సభ ఆదివారం ఉదయం తిరుపతి ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగింది. భూమన్ కు ఆత్మీయ సత్కారం జరిగింది. మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికిముఖ్య అతిథి గా విచ్చేసిన,టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే, మానవ వికాస వేదిక గౌరవ అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి సభనుద్దేశించి మాట్లాడారు. సామాన్య ప్రజల కోసం భూమన్ తిరుపతి వేదికగా అనేక ఉద్యమాలను నిర్వహించిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. తిరుపతిలో ఉద్యమాలు మొదలుపెట్టి రాష్ట్రమంతా అల్లుకుపోయారని, 55 సంవత్సరాల క్రితమే రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనానికి మారుపేరుగా నిలిచారని కొనియాడారు. సామాన్య ప్రజల జీవన గతులను మార్చాలన్న దృఢ సంకల్పంతో పనిచేసిన ఆదర్శప్రాయుడని కొనియాడారు. తమ జీవన గమనాన్ని మార్చిన వారిలో త్రిపురనేని, భూమన్ ముందు వరుసలో ఉంటారని తెలిపారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా గుండె నిబ్బరంగా ఉండాలని తన అన్న ద్వారానే స్ఫూర్తిని పొందానని చెప్పారు. తాము విప్లవ రాజకీయాల నుంచి ఉద్భవించిన వారమన్నారు. అందుచేత తను నాస్తికుడని, క్రైస్తవుడంటూ దురుద్దేశంతో రాజకీయ ప్రయోజనాలు ఆశిస్తూ మాట్లాడుతున్న వారి మాటలకు భయపడి వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని భూమన హెచ్చరించారు. టీటీడీ చైర్మన్‌గా గతంలోనూ అనేక కార్యక్రమాలను నిర్వహించానని గుర్తుచేశారు. ప్రస్తుత ఎస్వీబీసీ తన ఆలోచనల నుంచే ఉద్భవించిందే, కళ్యాణమస్తు ద్వారా పెళ్లిళ్లు నిర్వహించిందీ తనేనని తిరుపతిలో వేద విశ్వవిద్యాలయాన్ని స్థాపించడంలో తను కీలక పాత్ర పోషించానని, శ్రీవారి కళ్యాణోత్సవాలను వాడవాడల్లో నిర్వహించడం ఆ భగవంతుడు తనకు ఇచ్చిన అనుగ్రహం అని పేర్కొన్నారు. తిరుమల శ్రీవారి ఆలయ వీధుల్లో పాదరక్షలు ధరించడాన్ని నిషేధించిందీ తనేనని స్పష్టం చేశారు. స్వామి ఆశీస్సులతోనే మరిన్ని మంచి కార్యక్రమాలను చేపడుతామని తెలిపారు. ఈ రోజు కర్రు గురించి విమర్శిస్తున్నారని, ఈ విమర్శలకు, తిట్లకు



భయపడి ఆపే ప్రసక్తే లేదని భూమన కరుణాకర రెడ్డి హెచ్చరించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి మాట్లాడారు. భూమన్ తో తనకు 20 ఏళ్లకు పైగా ప్రత్యక్ష సంబంధ బాంధవ్యాలు కొనసాగుతున్నయని తెలిపారు. తాను విద్యార్థి దశలో ఉన్నప్పుడు భూమన్ చేపట్టిన ఉద్యమాలు తన మదిలో ఇంకా మిగిలే ఉన్నాయన్నారు. ప్రపంచం వ్యాప్తంగా ఉన్న అన్నీ పుస్తకాలను సమాజానికి అందుబా



టులో ఉంచాలన్న సంకల్పంతో శ్వేత డైరెక్టర్‌గా డిజిటల్ లైబ్రరీగా మార్చడం భూమన్, ముందు చూపునకు నిదర్శనంగా చెప్పారు. కమ్యూనిస్టు భావజాలంతో పెరుగుతూనే ఆధ్యాత్మిక చింతన పెంచుకున్న గొప్ప వ్యక్తిగా పేర్కొన్నారు. తరిగొండ వెంగమాంబను కొత్తగా పరిచయం చేసిన సుపరిచితుడుగా భూమన్ ను కొనియాడారు. వేదాలు, ఇతిహాసాలు, పురాణాలను ఆయన ఆస్వాదిస్తారని చెప్పారు. భక్తి అనే రెండక్షరాల పదాన్ని మోసుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు తిరుపతికి విచ్చేస్తుంటే వారి భక్తి విశ్వాసాలను దెబ్బ తినేలాగా టీటీడీ మీద, చైర్మన్ మీద తన మీద సోషల్ మీడియాలో ప్రచారం చేయడం తగదని విజ్ఞప్తి చేశారు. స్థానికులుగా ఇలాంటి దుష్ప్రచారాలను అడ్డుకోవాలని తిరుపతి



వాసులను కోరారు. నాలుగు సంవత్సరాల్లో టీటీడీ చేపట్టిన కార్యక్రమాలపై రూపొందించిన వీడియోను, వచ్చే నెలలో మహతి ఆడిటోరియంలో ప్రదర్శించనున్నట్టు ఏవీ ధర్మారెడ్డి వెల్లడించారు.విశిష్ట అతిధిగా అమరరాజా సంస్థల అధినేత గల్లా రామచంద్ర నాయుడు సభలో మాట్లాడారు. భూమన్ పుస్తకాల పురుగుగా పేర్కొన్నారు. భూమన సోదర ద్వయం చిన్న తనం నుంచే సమాజ హితం కోరుకునే స్వభావాన్ని అలవరుచు కున్నారని తెలిపారు.ఈ సభకు అధ్యక్షత వహించిన జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ మాట్లాడారు. భూమన సోదరులు ఎంతో ముందు చూపు కలిగిన గొప్ప వ్యక్తులు అని ప్రశంసించారు. ఆత్మీయ అతిథిగా సీనియర్ జర్నలిస్టు తాడి ప్రకాష్ సభలో మాట్లాడారు. సమాజ హితం కోసం పనిచేసే వ్యక్తిగా భూమన్ అందరికీ మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు. మూడు తరాల మనిషి పుస్తక రచయిత, సన్మాన గ్రహీత భూమన్ మాట్లాడారు. సామాజిక ఎదుగుదల కోసం తాను, తన తమ్ముడు భూమన కరుణాకర రెడ్డి పనిచేయడం జరుగుతోందన్నారు. తమ కుటుంబ వారసుడుగా డిప్యూటీ మేయర్ హోదాలో ప్రజల ప్రశంసలు అందుకునేలా తిరుపతి అభివృద్ధి చేస్తున్నారని, ఇది తమకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. అయితే తిరుమల వన్య ప్రాణుల అంశంపై జరుగుతున్న ప్రచారాన్ని ఆక్షేపించారు. కర్రు మనిషి చేతిలో ఉంటే చిరుతలు దాడికి సాహసించవన వన్యప్రాణుల స్వభావాన్ని గురించి శాస్త్రీయంగా నిరూపితమైన అంశమేనని ఉద్ఘాటించారు. సామాజిక దృక్పథంతో మసులుకోవాలని సూచించారు మన తిరుపతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరికీ ఉందని ఈ ఊరిని అపప్రదం చేయవద్దని భూమన్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సుబ్రహ్మణ్యం, మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్, మానవ వికాస వేదిక ప్రతినిధులు సాకం నాగరాజ, శైల్జ కుమార్ పాల్గొన్నారు.

## అధికార పార్టీకి జనసేన అంటే ఇంత భయమా!!




తిరుపతి, ఆగస్టు 27, మనం న్యూస్: ఆదివారం పొద్దు పొద్దున్నే ఇంటి దగ్గర నుంచి జనసేన నాయకులను ఈస్ట్ పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకువచ్చి సాయంత్రం 6 గంటల వరకు స్టేషన్ లోనే నిర్బంధించి పలు రకాలైన నాలుగు ఐదు సెక్షన్ల కేసులు నమోదు చేసి భయపెట్టాలని చూశారు..ఈ సందర్భంగా జనసేన పార్టీ నగర అధ్యక్షుడు రాజారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సుభాషిని మరియు నాయకులు మాట్లాడుతూ ఇలాంటి కేసులకు జనసేన పార్టీ ఎప్పుడు భయపడదని ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని, ప్రజలకు అండగా నిలబడేది ఒక్క జనసేన పార్టీని, దొంగ ఓట్లను తొలగించమంటే మాపై తప్పుడు కేసులు నమోదు చేస్తారా అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అందర్నీ కలుపుకొని ముందుకు పోవాలి



శ్రీకాళహస్తి, ఆగస్టు 27, మనం న్యూస్ : అందరిని కలుపుకొని ముందుకు పోవాలని వన్ని రెడ్డి జాగృతి సంక్షేమ సంఘం వన్నె రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండాలని శ్రీకాళహస్తి దేవస్థానం ప్రముఖ కాంట్రాక్టర్ సుబ్రహ్మణ్యం రెడ్డి అన్నారు ఆదివారం శ్రీకాళహస్తి వన్నె రెడ్డి జాగృతి సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేసి అధ్యక్షులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డిని దుస్సాలతో సన్మానించి పూలమాలవేసి సత్కరించారు ఈ సందర్భంగా వన్నె రెడ్డి జాగృతి సంక్షేమ అధ్యక్షులు ముని కృష్ణారెడ్డి మాట్లాడుతూ జాగృతి సంక్షేమ సంఘం కమిటీ సభ్యుల సహాయ సహకారాలతో అనేక సంక్షేమ కార్యక్రమాలతో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటామని సమస్య వచ్చిందని కమిటీకి తెలియపరిస్తే తప్పకుండా సమస్యను పరిశీలించే విధంగా కమిటీ సభ్యులతో చర్చించి సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మప్పేటి సుబ్రహ్మణ్యం రెడ్డి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు ఘన సన్మానం



బంగారుపాళ్యం/తవణంపల్లి, ఆగస్టు 27, మనం న్యూస్: మాజీ ఎమ్మెల్యే సునీల్‌కు తవణంపల్లి మండలం పార్టీ వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు గురుకురపల్లి గ్రామపంచాయతీ పరిధిలో స్వాగతం పలికి సానుకూలంగా సానుకూలంగా స్వాగతం పలికారు. పలువురు వైయస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ డిమాండ్



శ్రీకాళహస్తి, ఆగస్టు 27, మనం న్యూస్: పాలక ప్రభుత్వాలపై ఆధారపడకుండా తమకు తాముగా ఉపాధి పొందుతున్న ఆటో కార్మికుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు .బాలసుబ్రమణ్యం డిమాండు చేశారు. జీవో నం.21ని తక్షణమే రద్దు చేసి ఆటో కార్మికులపై అక్రమ జరిమానాలను అరికట్టకుంటే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం ఆ సంఘం అనుబంధ తిరుపతి జిల్లా ఆటో కార్మికుల యూనియన్ ప్రప్రథమ మహాసభను నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా నిత్యావసర ధరలతో పాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఆటో మొబైల్ స్పేర్ పార్ట్స్ ధరలు విపరీతంగా పెరిగాయని వాపోయారు. ఆటో రిపేర్లకే పెట్టుబడుల్లేని దుర్భర స్థితిలో కేంద్రం తీసుకొచ్చిన మోటారు వెహికల్ సవరణ చట్టం 2019, జీవో నం.21 ఆటో కార్మికుల నడ్డి విరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్, ఆర్టీవో అధికారులు అక్రమ జరిమానాలు, ఈ–చలాన్లు వేస్తూ ఆటో కార్మికుల జీవితాలను రోడ్డున పడేస్తున్నారని మండిపడ్డారు. ఉన్నత చదువులు చదివిన యువతకు ఉద్యోగాలు కల్పించడంలో జగన్ ప్రభుత్వం విఫలమైందన్నారు. జీవో నం.21ని రద్దు చేయాలని కోరారు. కేరళ, తమిళనాడు తరహాలో ఆటో కార్మికుల కోసం సమగ్ర సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకులో నుంచి తక్కువ వడ్డీతో ఆటోల కొనుగోలుకు రుణాలు మంజూరు చేయాలన్నారు. విదేశీ తరహాలో ఆటో కార్మికులపై పన్నును డీజిల్ పై వసూలు చేసి, థర్డ్ పార్టీ ద్వారా ఇన్సూరెన్స్ చేయాలని సూచించారు.ఏపీ ఆటో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా జగన్ ఆటో కార్మికుల పక్షాన చేసిన హామీలను అమలు చెయ్యడంలో విఫలమయ్యారని విమర్శించారు. సంక్షేమ బోర్డు ఊసేలేదన్నారు. వాహనమిత్ర పేరిట ఏడాదికి రూ.10 వేలు అందజేస్తున్నా అర్హులందరకీ అందడం లేదని వాపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల మంది ఆటో కార్మికులు ఉంటే మొదటి ఏడాది 3 లక్షల మందికీ, రెండో ఏడాది 2లక్షల మందికి మాత్రమే వాహన మిత్ర సాయమందిందని వివరించారు. మూడో విడతలో మరి ఎంతమందికి సాయం చేస్తారో అర్థం కాని పరిస్థితి నెలకొందని అన్నారు. ఓవైపు వాహన మిత్ర సాయాన్ని బ్యాంకు ఖాతాలో జమ చేసీ, అదే రోజు ఆర్టిఐ, పోలీస్ శాఖ అధికారులను తనిఖీలకు పంపి ఇచ్చిన సొమ్మును జరిమానా రూపంలో ఆటో కార్మికుల నుంచి ముక్కు పిండి వసూలు చేసుకుంటున్న ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి అంటూ ధ్వజమెత్తారు. ఐక్య పోరాటాల ద్వారా ఆటో కార్మికుల హక్కులను సాధించుకునేందుకు మహా సభ నుంచే సమర శంఖం పూరించాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య, ఆటో యూనిన్ జిల్లా కార్యదర్శి మురళి, రమణ, మనోహర్, వెంకటేష్, మురుగేష్, కుమార్, దుర్గ, గంధం మణి, పెనగడం గురవయ్య, రాజా తదితరులు పాల్గొన్నారు.

## సత్యవేడు సమీపంలో 43ఎర్రచందనం దుంగలు స్వాధీనం

- 3 మోటారు సైకిళ్లతో 7 గురు స్మగ్లర్లు అరెస్టు



సత్యవేడు, ఆగస్టు 27, మనం న్యూస్: సమీపంలోని అడవుల్లో కూంబింగ్ చేపట్టిన టాస్క్ ఫోర్సు పోలీసులు 43ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకోవడంతో పాటు, ఏడుగురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. వీరి నుంచి 3మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు డీఎస్పీ చెంచుబాబు ఆదేశాల మేరకు రైల్వే కోడూరు ఆర్ఐ కృపానంద, ఆర్ఎస్ఐ అలీభాషా శనివారం సాయంత్రం నుంచి సత్యవేడు సమీపంలోని నాగలాపురం అడవుల్లో కూంబింగ్ చేపట్టారు. ఆదివారం తెల్లవారు జామున బీరకుప్పం ప్రాంతంలో కొందరు మోటారు సైకిళ్లతో అనుమానాస్పదంగా కనిపించారు. వీరిని ప్రశ్నించడంతో సంబంధం లేని సమాధానాలు చెప్పారు. దీంతో వీరిని అదుపులోకి తీసుకోగా, వీరి వద్ద 43 ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు అంగీకరించారు. వీరి నుంచి ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీరిని తమిళనాడు తిరువళ్లూరుజిల్లా గుమ్మిడిపూడి తాలూకాకు చెందిన సభాపతి ధర్మన్ (45), తిరుపతి జిల్లా తొండవాడకు చెందిన ఐ.రవి(32), తిరుపతి సత్యనారాయణపురంకు చెందిన ఎన్.కోదండపాణి (46), సత్యవేడు మండలానికి చెందిన ఎం. నరసింహులు (50), తిరుపతి అవిలాలకు చెందిన బి.రమేష్ (42), నాగలాపురం బీరకుప్పంకు చెందిన ఏ రమేష్ (34), ఏ.మారయ్య (65)లుగా గుర్తించారు. దుంగలు 664కేజీలు ఉన్నాయని, వీటి విలువ సుమారు రూ.30లక్షలు ఉంటాయని డీఎస్పీ తెలిపారు. ఈ కేసును తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌లో నమోదు చేసి ఎస్ఐ రఫీ దర్యాప్తు చేస్తున్నారు.

## చంద్రగిరిలో వైసీపీ నాయకుని ఇంట విషాదం

- మాజీ ఎంపీటీసీ సీఎం కేశవులు భార్య మృతి
- భౌతిక కాయానికి నివాళులు అర్పించిన తుడా చైర్మన్
- ఆ కుటుంబానికి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే చెవిరెడ్డి



చంద్రగిరి, ఆగస్టు 27, మనం న్యూస్ : వైసీపీ నాయకుని ఇంట విషాదం చోటు చేసుకుంది. మాజీ ఎంపీటీసీ సీఎం కేశవులు (బుజ్జి) సతీమణి, శ్రీ మూలస్థాన ఎల్లమ్మతల్లి ఆలయ పాలక మండలి సభ్యులు సి.ఉషా అనారోగ్యంతో ఆదివారం తెల్లవారు జామున మృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలు హుటా హుటిన ఆ ఇంటికి చేరుకుని మృతురాలి భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం కేశవులు, అతని కుమారులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అందరితో మంచిగా ఉంటూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ముఖ్య అనుచరునిగా ఉంటున్న సీఎం కేశవులు భార్య ఉషా ఆకస్మికంగా మరణించటం పట్ల ప్రతి ఒక్కరు దిగ్భ్రాంతికి గురయ్యారు. అన్ని పార్టీల నాయకులు, ప్రభుత్వ అధికారులు ఆయన నివాసానికి చేరుకుని సంతాపం వ్యక్తం చేస్తూ ధైర్యంగా ఉండాలని ఓదార్చారు.

## వైయస్సార్ పార్టీ నుండి టీడీపి పార్టీలో చేరిక



కుప్పం, ఆగస్టు 27, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,మరియుపార్టీ కుప్పం నియోజకవర్గ విస్తరణ కమిటీ కన్వీనర్ సురేష్ బాబు సమక్షంలో పెద్దపర్తి కుంట గ్రామానికి చెందిన వైసీపీకి చెందిన 26 కుటుంబాలు టీడీపీలో చేరారు సురేష్ బాబు పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్, డీకే చంద్రశేఖర్, వెంకటరమణ, గుడికొత్తూరు శ్రీనివాసులు, రామచంద్ర, రాజారాం భాస్కర్,కొత్త విజయ్,మంజునాథ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## వినాయక స్వామి వారి గో సంరక్షణ ట్రస్ట్‌కు ఒక లక్ష యాభై వేలు విరాళం



కాణిపాకం, ఆగస్టు 27, మనం న్యూస్: శ్రీ స్వామివారి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం – 1,50,000/– రూపాయలు,దాత – జయప్రకాష్ గారు, వారి కుటుంబ సభ్యులు, బెంగళూరు వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, తదితరులు ఉన్నారు.

## వైభవంగా శ్రీ కల్యాణ వెంకన్న పవిత్రోత్సవాలు

- కన్నుల పండువుగా స్నపన తిరుమంజన సేవ




తిరుపతి రూరల్, ఆగస్టు 27, మనం న్యూస్ :తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో పవిత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం ఉదయం స్వామి వారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్ర నామార్చన వంటి కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారి ఉత్సవర్లను కల్యాణ మండపంలోకి వేంచేపు చేశారు. ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు సుగంధ ద్రవ్యాలు, పరిమళ భరిత పుష్పాలతో స్నపన తిరుమంజన సేవను నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు జరిగిన స్నపన తిరుమంజనం సేవ భక్తులకు కన్నులపండువైంది. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ల,పసుపు, చందనం అభిషేకించారు. అలాగే సాయంత్రం 5 నుండి 6.30 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారు ఆలయ మాడ వీధులలో ఊరేగి భక్తులను అనుగ్రహించనున్నారు. ఆలయ యాగశాలలో సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు వైదిక కార్యక్రమాలు నిర్వహించి పవిత్రాల ప్రతిష్ఠ చేశారు. ఏడాది పాటు ఆలయంలో స్వామి వారికి జరిగే నిత్య, వార, పక్ష, మాస, వార్షిక ఉత్సవాలలో తెలియక జరిగే తప్పిదాలకు ప్రాయశ్చిత్తం కోరుతూ ఆలయంలో మూలమూర్తి నుంచి పరివార దేవతలు, ధ్వజస్తంభంకు పవిత్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఆలయంలో జరిగే పవిత్రోత్సవాలకు ఆలయం అధికారులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

## సీఆర్ రాజన్‌కు అభినందన వెల్లువలు



తిరుపతి రూరల్, ఆగస్టు 27, మనం న్యూస్: తిరుచానూరు మాజీ సర్పంచ్, సినీనిర్మాత, వన్నెకుల క్షత్రియ సంఘం రాష్ట్ర కోశాధికారి, సి.ఆర్.రాజన్ టిడిపిలో చేరిన శుభ సందర్భంగా వారి నివాసం వద్ద ఆదివారం పండుగ వాతావరణం నెలకొంది. తిరుచానూరు, తిరుపతి, చిత్తూరు, శ్రీ కాళహస్తి,నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా సత్కరించి స్వీట్స్ తినిపించుకుని అభి నందనలు వెల్లువెత్తాయి.ఈ సందర్భంగా తిరుపతి రూరల్ టిడిపి మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రూరల్ నాయకులతో కలిసి గజమాలతో సత్కరించారు.టిడిపి నాయకులు అలిమినేని మధు, తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కిషోర్ రెడ్డి, నాయకులు సల్మాన్ రాజు, మునిరత్నం రెడ్డి,హరి రామ్, కలీం, శివ, సాయిరాయల్, వాసు, జీవన్, సురేష్, కలిసి దుశ్శాలవతో సత్కరిం చి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తమ నాయకుడు చేరికతో ఉమ్మడి చిత్తూరు జిల్లా టిడిపి శ్రేణులో నూతన ఉత్సాహం వెలువిరిసింది. ముఖ్యంగా తిరుచానూరు టిడిపి శ్రేణుల్లో అవదులు లేని ఆనందంతో రాజకీయం రసవత్తరంగా మారుతుందని చెప్పకోవడం విశేషం.

# నేటి పేదలే.. రేపటి ఆర్థికవృద్ధికి చోదకులు




న్యూఢిల్లీ, ఆగస్టు 27 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేదల సంక్షేమ విధానాల వల్ల రానున్న కొన్నేళ్లలో దేశంలో మధ్యతరగతి ప్రజల సంఖ్య భారీగా పెరుగుతుందని ప్రధాని మోడీ అన్నారు. ఈ పరిణామం దేశ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుందని చెప్పారు. ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన బిజినెస్ 20 (బి20) సదస్సులో మోడీ ప్రసంగించారు. ఇటీవల కాలంలో కోట్లాది మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడుతున్నారని, వారంతా మధ్య తరగతికి, పేదరికానికి మధ్యలో జీవిస్తున్నారని చెప్పారు. దీనినే 'నియో మిడిల్ క్లాస్'గా ఆయన అభివర్ణించారు. త్వరలోనే వీరంతా మధ్యతరగతి వర్గంలోకి చేరేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని చెప్పారు. 'పేదరికం నుంచి బయటకి వచ్చిన నియో మధ్యతరగతి వర్గీయులు భారత్‌లో అతిపెద్ద వినియోగదారులుగా మారుతారు. కొత్త ఆకాంక్షలతో భారతదేశ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తారు. రానున్న రోజుల్లో పేదల అభ్యున్నతికి ప్రభుత్వాలు ఏమైనా చేయాలనుకుంటే.. లబ్ధిదారులు మధ్యతరగతి వారే ఉంటారు తప్ప పేదలు ఉండరు. ప్రస్తుతం చేపడుతున్న పేదల సంక్షేమ విధానాల వల్ల రానున్న ఐదారేళ్లలో దేశవ్యాప్తంగా మధ్య తరగతి జనాభా భారీగా పెరుగుతుంది' అని మోడీ వ్యాఖ్యానించారు. మధ్యతరగతి ప్రజల్లో పెరిగిన కొనుగోలు శక్తి.. వాణిజ్యాభివృద్ధికి సహకరిస్తుందన్నారు. స్వార్థపూరిత చర్యల వల్ల దేశానికిగానీ, ప్రపంచానికిగానీ ఎలాంటి ఉపయోగం ఉండబోదని తేల్చి చెప్పారు. ఉత్పత్తి దారులకు, వినియోగదారుల మధ్య సమతూకం ఉన్నప్పుడే లాభదాయకమైన మార్కెట్ సాధ్యపడుతుందని మోడీ అభిప్రాయపడ్డారు. ఇది కేవలం దేశీయంగానే కాకుండా, అంతర్జాతీయ వాణిజ్యానికి కూడా వర్తిస్తుందని చెప్పారు. ఇతర దేశాలను కేవలం మార్కెట్ కోణంలో మాత్రమే చూడటం వల్ల.. ఇప్పుడు కాకపోయినా, కొన్నేళ్ల తర్వాతైనా వాణిజ్యానికి హాని కలిగే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల ఆయా వ్యాపారాల్లో సభ్య దేశాలను కూడా భాగస్వాములను చేస్తూ.. ముందుకు సాగితే ప్రగతి పథంలో పయనించవచ్చని బీ20 ఫోరం సభ్యులను ఉద్దేశించి అన్నారు. వినియోగదారుల సంరక్షణకు పెద్ద పీట వేయాలన్న మోడీ.. ప్రతి సంవత్సరం అంతర్జాతీయ వినియోగదారుల సంరక్షణ దినోత్సవాన్ని నిర్వహించే అవకాశాన్ని పరిశీలించాలన్నారు. వచ్చే నెలలో ఢిల్లీలో జీ20 సదస్సు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయా దేశాల మధ్య వ్యాపార సంబంధిత విషయాలను చర్చించేందుకు ఏర్పాటు చేసిన వేదికే బిజినెస్ 20 లేదా బీ20 ఫోరమ్. గ్లోబల్ బిజినెస్ కమ్యూనిటీకి ఇది ప్రాతినిధ్యం వహిస్తుంది. 2010లో దీనిని ఏర్పాటు చేశారు. తాజాగా ఈ బీ20 ఫోరమ్ జీ20 సదస్సుకు 54 సిఫారసులు చేసింది. అంతేకాకుండా వాణిజ్యాభివృద్ధికి జీ20 సభ్య దేశాలు చేపట్టాల్సిన 172 విధానపరమైన చర్యలను సూచించింది.

వినియోగదారులు, వ్యాపార సంస్థల మధ్య నమ్మకం బలంగా ఉండాలని ప్రధానమంత్రి చెప్పారు. వినియోగదారుల హక్కుల పట్ల సంబరపడేదానికన్నా వినియోగదారుల సంరక్షణ పట్ల దృష్టి సారించాలని వ్యాపారవేత్తలకు సూచించారు. క్రిప్టో కరెన్సీలకు సంబంధించిన సమస్యల పరిష్కరించుకోవడానికి సమగ్ర, ఏకీకృత వైఖరి అవసరమన్నారు. వినియోగదారుల పరిరక్షణ గురించి మనం మాట్లాడగలమా? అది సకారాత్మక సంకేతాలను పంపిస్తుంది. వినియోగదారుల హక్కుల సమస్యలను పరిష్కరిస్తుంది. మనం వ్యాపారస్థులు వినియోగదారుల మధ్య నమ్మకాన్ని పెంపొందించాలి' అని మోడీ చెప్పారు. అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఏదో ఒక రోజున జరుపుకోవాలని సూచించారు. క్రిప్టో కరెన్సీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సమగ్ర, ఏకీకృత వైఖరి అవసరమని తెలిపారు. ఉత్పత్తిదారులు, వినియోగదారులప్రయోజనాల మధ్య సమతుల్యత ఉన్నప్పుడే లాభదాయక మార్కెట్ సుస్థిరమవుతుందని చెప్పారు. ఇతర దేశాలను కేవలం మార్కెట్లుగా పరిగణించడం వల్ల ప్రయోజనముండదని, అలా చూడడంవల్ల ఉత్పత్తిదారులైన దేశాలకు నేడో, రేపో హాని జరుగుతుందని చెప్పారు. అభివృద్ధిలో అందరినీ సమభాగస్వాములు చేయడం మన ముందున్న మార్గమని అన్నారు. మరింత ఎక్కువగా వినియోగదారుల కేంద్రంగా వ్యాపారం జరిగే విధంగా వ్యాపారాన్ని తీర్చిదిద్దడం ఎలాగో మనం చెప్పగలమా? అని ప్రశ్నించారు. మీరు(వ్యాపారులు) ప్రజలంతా పండగ ఉత్సాహంతో ఉన్నప్పుడు భారత దేశానికి వచ్చారు. ఈ సారి భారత దేశంలో పండగల సీజన్ ఆగస్టు 23న ప్రారంభమైంది. చంద్రుని ఉపరితలంపైకి చంద్రయాన్3 దిగినందుకు ఈ సంబరాలు జరుగుతున్నాయి. భారత దేశ లూనార్ మిషన్ విజయవంతమవడంలో ఇస్రో ప్రధానపాత్ర పోషించింది.అంతేకాకుండా భారత దేశంలోని పరిశ్రమలు, ఎంఎస్ఎంఇలు, ప్రైవేటు కంపెనీలు కూడా ఈ విజయంలో చాలా ముఖ్యమైన పాత్రను పోషించాయి. ఇది సైన్స్, పారిశ్రామిక రంగం సాధించిన విజయం అని ప్రధాని అన్నారు. భారత దేశానికి సమ్మిళితత్వ విజన్ ఉందని, అందుకే జీ20 సవదస్సుకు ఆఫ్రికా దేశాలను ఆహ్వానించామన్నారు. భారత దేశంలో ప్రతిభావంతులైన యువత అత్యధికంగా ఉందన్నారు. ఇండస్ట్రీ 4.0సమయంలో డిజిటల్ విప్లవానికి దేశం నాయకత్వం వహిస్తోందన్నారు. సామర్థ్యాన్ని సౌభాగ్యంగా, అడ్డంకులను అవకాశాలుగా,ఆకాంక్షలను విజయాలుగా మార్చే సత్తా వ్యాపార రంగానికి ఉందన్నారు. వ్యాపారం చిన్నదయినా, పెద్దదయినా, స్థానికంగా లేదా అంతర్జాతీయ స్థాయిలో జరిగేదైనా ప్రతి ఒక్కరినీ అభివద్ధి చేస్తుందన్నారు. సమర్థవంతమైన ప్రపంచ సరఫరా వ్యవస్థల్లో భారత దేశ పాత్ర గురించి మాట్లాడుతూ, గ్లోబల్ సప్లై చైన్‌ను ప్రపంచం ఒకే విధంగా చూడడం సాధ్యం కాదన్నారు. అవసరమైనప్పుడు అంతరాయాలు ఏర్పడే సరఫరా వ్యవస్థను సమగ్రమైన వ్యవస్థగా పిలవగలమా? అని ప్రశ్నించారు. ఈ సమస్యకు పరిష్కారం భారత దేశమేనని చెప్పారు. భారత దేశంలో హరిత ఇంధనంపై దృష్టి సారించామన్నారు. సౌర విద్యుత్, ఇంధణ రంగాల్లో సాధించిన విజయాలను గ్రీన్ హైడ్రోజన్ రంగంలో కూడా పునరావృతం చేయాలని లక్షంగా పెట్టుకున్నామన్నారు. అన్ని దేశాలను కలుపుకొని పోవాలని భారత దేశం కోరుకుంటోందని, అంతర్జాతీయ సౌర కుటుంబం రూపంలో అది ప్రతిఫలిస్తోంది.



## 1700 గుహలు వెలుగులోకి..

షిల్లాంగ్, ఆగస్టు 27 : మేఘాలయ రాష్ట్రంలో 1700 గుహలను వెలుగులోకి తెచ్చిన ఆ రాష్ట్రానికి చెందిన బ్రియాన్ డి ఖర్పరాన్ను ఆయన బృందాన్ని ప్రధాని మోడీ ప్రశంసించారు. మన్‌కీబాత్ ప్రసంగంలో ప్రధాని ప్రత్యేకంగా బ్రియాన్ డి ఖర్పరాన్ సేవలను కొనియాడారు. 1964లో బ్రియాన్ స్కూలు విద్యార్థిగా మొట్టమొదటిసారి గుహలను కనుగొనడం ప్రారంభించారని, 1990లో ఆయన తన స్నేహితునితో కలిసి అసోసియేషన్ నెలకొల్పారని, దీని ద్వారా రాష్ట్రంలో ఎవరికీ తెలియన్ గుహలను కనుగొనగలిగారని ప్రధాని మోడీ వివరించారు. మేఘాలయలో ఉండే గుహలను సందర్శించడానికి ప్రయత్నించాలని దేశ ప్రజలకు మోడీ విజ్ఞప్తి చేశారు. మేఘాలయ అడ్వెంచరర్స్ అసోసియేషన్ సంస్థాపక కార్యదర్శి ఖర్పరాన్ ఇంతవరకు మేఘాలయ రాష్ట్రంలో 537.6 కిమీ పరిధిలోని గుహలను మ్యాప్ చేయగలిగారు.

## ఢిల్లీ రోడ్లన్నీ సుందరమయం

- జి 20 సదస్సు.. 6.75 లక్షల పూలకుండీలతో ఢిల్లీ రోడ్ల అలంకరణ




న్యూఢిల్లీ, ఆగస్టు 27 : జి 20 సదస్సు సందర్భంగా దాదాపు 6.75 లక్షల పూలకుండీలు, దళాలతో ఢిల్లీ నగరంలోని 61 రోడ్లను వేదికలను అందంగా అలంకరించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. సర్దార్ పటేల్ మార్గ్, మదర్ థెరిస్సా క్రీసెంట్, తీన్ మూర్తి మార్గ్, దౌలా కుయాన్ ఐజిఐ ఎయిర్‌పోర్ట్ రోడ్, పాలం టెక్నికల్ ఏరియా, ఇండియా గేట్ సిహెక్సాగన్, మండీ హౌస్, అక్బర్ రోడ్, ఢిల్లీ గేట్, రాజ్ఘాట్, ఐటిపిఓ తదితర ప్రధాన రోడ్లను పూలకుండీలతో అలంకరిస్తారని రాజ్ నివాస్ అధికారులు తెలిపారు. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా అధ్యక్షతన సన్నాహక సమావేశం ఆయా ఏజెన్సీలను గుర్తించి మొక్కలను, పూలకుండీలను, తమ నర్సరీల నుంచి సేకరించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు అటవీ విభాగం, ఢిల్లీ పార్కులు, గార్డెన్ సొసైటీ, పిడబ్లుడి, డిడిఎ తదితర ఐదు విభాగాలు, ఏజెన్సీలు మొక్కలను సేకరించే కార్యక్రమం చేపట్టాయి. ఇప్పటికే 4.05 లక్షల పూలకుండీలను 61 రోడ్లలో అలరించడమైంది.

## ప్రిగోజిన్ మృతిపై రష్యా అధికారిక నిర్ధారణ



మాస్కో, ఆగస్టు 27 : వాగ్నర్ ప్రైవేటు సైన్యం అధినేత యెవెగెని ప్రిగోజిన్ మృతి చెందినట్లు నిర్ధారణ అయింది. ఆయన విమాన ప్రమాదంలో మృతి చెందిన వారిలో ఉన్నట్లు, దీనిని నిర్ధారించుకున్నట్లు రష్యా దర్యాప్తు కమిటి ఆదివారం ఓ ప్రకటన వెలువరించింది. ఫోరెన్సిక్ పరీక్ష నిర్వహించారు. ప్రమాద ఘట నా స్థలిలో దొరికిన పది మృతదేహాలను గుర్తించారు. వారి పూర్వాపరాలను అధికారిక రికార్డుల మేరకు ధృవీకరించుకున్నార ని ప్రకటనలో తెలిపారు. బుధవారం రష్యాలో ప్రైవేటు విమానం ఒకటి కుప్పకూలి పది మంది దుర్మరణం చెందారు. వీరిలో పుత్రి తిరుగుబాటు చేసిన ప్రిగోజిన్ కూడా ఉండటం సంచలనానికి దారితీసింది. ప్రిగోజిన్‌తో పాటు ఆయన సైన్యానికి చెందిన కొం దరు అగ్రస్థాయి దళనేతలు కూడా ఉన్నారు.

## కృత్రిమ మేధస్సుతో జగడాలు తీర్చలేరు




న్యూఢిల్లీ, ఆగస్టు 27 : న్యాయవ్యవస్థ, తీర్పు ప్రక్రియలో కృత్రిమ మేధ మానవ మేధస్సును భర్తీ చేయలేదని ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యానించింది. కృత్రిమ మేధతో తయారైన ఏఐ అప్లికేషన్ చాట్‌జీపీటీ సేకరించిన ఆధారాలను అనుసరించి న్యాయస్థానాల్లో చట్టపరమైన తీర్పులకు తావులేదని పేర్కొంది. అయితే, చాట్‌జీపీటీ సేకరించిన ఆధారాలు ప్రాథమిక దర్యాప్తు కోసం ఉపయోగపడతాయని అభిప్రాయపడింది. భాగస్వామ్య సంస్థ తన ట్రేడ్ మార్కు ఉల్లంఘించిందంటూ ప్రముఖ పాదరక్షల ఉత్పత్తి సంస్థ క్రిస్టియన్ లౌబౌటిన్ వేసిన పరువునష్టం దావాపై చర్చ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం ఈ వాఖ్యలు చేసింది. భారత్లో 'రెడ్ సోల్ షూ'కి తమ సంస్థ ట్రేడ్‌మార్క్ ఉందని, అయితే తమ వాణిజ్య భాగస్వామి సంస్థ దీనిని పట్టించుకోకుండా కాపీ కొట్టి.. సొంత ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేస్తోందని దీనివల్ల తమ సంస్థ విశ్వసనీయత దెబ్బతింటోందని పేర్కొంటూ క్రిస్టియన్ లౌబౌటిన్ ఢిల్లీ హైకోర్టులో పరువునష్టం కేసు దాఖలు చేసింది. చాట్జీపీటీ ద్వారా ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని పేర్కొంది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం చాట్బోట్ ఇచ్చిన డేటా చట్టపరమైన తీర్పులకు ఆధారం కాబోదని వ్యాఖ్యానించింది. అది సేకరించిన డేటాలో కచ్చితత్వం లోపించే అవకాశం ఉందని, ఊహాజనితమైన సమాచారం కూడా వచ్చే అవకాశం ఉందని పేర్కొంది. అయితే తాజా కేసులో ఇరు వర్గాల ఉత్పత్తులను పరిశీలించినట్లయితే ఉద్దేశ పూర్వకంగానే ప్రతివాది.. పిటిషర్ ఉత్పత్తులను కాపీ కొట్టారని, ఆ బ్రాండ్ పేరును వాడుకొని డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతోనే ఈ చర్యకు పాల్పడ్డారని స్పష్టంగా అర్థమవుతోందని తెలిపింది. అయితే, వారిద్దరి వ్యాపార భాగస్వామ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పిటిషనర్ బూట్ల డిజైన్లను గానీ, రంగులనుగానీ ఎట్టిపరిస్థితుల్లోనూ కాపీ చేయరాదని ప్రతివాదిని ఆదేశించింది. ఈ మేరకు పిటిషనర్తో ఒప్పందం చేసుకోవాలని చెప్పింది. ఒక వేళ ఒప్పందాన్ని అతిక్రమించినట్లయితే రూ.25 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించింది. మరోవైపు తాజా పిటిషన్ ఖర్చుల కింద ఫిర్యాదు దారుకు రూ.2 లక్షలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది.




## బాణాసంచా తయారీ ఫ్యాక్టరీలో పేలుడు..

### ఏడుగురి మృతి

బరసాత్ (పశ్చిమబెంగాల్), ఆగస్టు 27 : పశ్చిమబెంగాల్ లోని నార్త్ 24 పరగణా జిల్లా నీల్‌గంజ్ మోష్‌పోల్ ప్రాంతంలో ఆదివారం ఉదయం బాణాసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించి ఏడుగురు మృతి చెందారు. ఫ్యాక్టరీలో అనేక మంది పనిచేస్తున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించింది. గాయపడిన వారిలో మహిళలు, పిల్లలు ఉన్నారు. పేలుడు ధాటికి చుట్టుపక్కల ఇళ్లు కూడా దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు. అనేక మంది శిథిలాల కింద ఇరుక్కున్నట్టు భావిస్తున్నామని పోలీస్లు చెప్పారు. ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పుతున్నారు. భారీ ఎత్తున పోలీసుల రిస్క్ దళాలు అక్కడకు చేరుకుని సహాయ కార్యక్రమాలు చేపట్టారు. అక్రమంగా ఈ ఫ్యాక్టరీ నడుపుతున్నట్టు తెలుస్తోంది. గత మేలో రాష్ట్రంలోని ఏగ్రాలో అక్రమంగా నడుస్తున్న బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు సంభవించి 12 మంది మృతి చెందిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో జరుగుతున్న ఇలాంటి అక్రమ ఫ్యాక్టరీలపై పర్యవేక్షణ సరిగ్గా ఉండడం లేదని బీజేపీకి చెందిన విపక్షనాయకుడు సువేందు అధికారి విమర్శించారు.

## ముంబై హోటల్లో మంటలు..

### ముగ్గురు మృతి




ముంబై, ఆగస్టు 27 : స్థానిక శాంతాక్రజ్ ఈస్ట్లో ఆదివారం మధ్యాహ్నం ఓ హోటల్లో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. ఇద్దరు గాయపడ్డారని , వీరిని చికిత్సకు ఆసుపత్రికి తరలించారని అధికారులు ఆదివారం తెలిపారు. ప్రభాత్ కాలనీలోని నాలుగు అంతస్తుల గెలాక్సీ హోటల్లో మధ్యాహ్నం 1.10 గంటలకు మంటలు చెలరేగాయి. దీనితో ఎలక్ట్రిక్ వైరింగ్, విద్యుత్ పరికరాలు, ఎసిలు, కర్టెన్లు, తివాచీలు, ఫర్నీచర్ తగులబడింది. మంటలలో చిక్కుపడి చనిపోయిన వారిని గుర్తించారు. వీరు రూపాల్ కంజీ (25), కిషన్ (28), కాంతిలాల్ గోర్ధన్ వరా (48) అని నిర్ధారించారు. ఆసుపత్రికి తరలించేలోగానే వీరు చనిపోయినట్లు నిర్ధారణ అయింది. అగ్ని మాపక సిబ్బంది రెండు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులో పెట్టారు. అయితే అప్పటికే ప్రాణనష్టం జరిగింది.

## ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుకోవాలి



(మొదటిపేజీ తరువాయి)

ఈ వ్యాఖ్యలు చేశారు. 'భారత్‌కు చంద్రుడితోపాటు అంగారక, శుక్ర గ్రహాల పైకి వెళ్లి పరిశోధనలు చేసే సత్తా ఉంది. అందుకు మన ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుకోవాలి. దాంతోపాటు అంతరిక్ష పరిశోధనలకు పెట్టుబడుల అవసరం కూడా ఉంది. దానివల్ల అంతరిక్ష పరిశోధన రంగంతోపాటు దేశం కూడా అభివృద్ధి చెందుతుంది. ఇదే మా లక్ష్యం' అని సోమనాథ్ అన్నారు. అలాగే దేశ అంతరిక్ష రంగ అభివృద్ధి గురించి ప్రధాని మోడీకి దీర్ఘకాలిక ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. ప్రధాని తమకు నిర్దేశించిన భవిష్యత్తు లక్ష్యాలను పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సోమనాథ్ వెల్లడించారు. కేరళలోని తిరువనంతపురంలో ఉన్న భద్రకాళి ఆలయాన్ని సోమనాథ్ ఆదివారం సందర్శించారు. అనంతరం విలేఖరులు చంద్రయాన్-3 చంద్రుడిపై అడుగుపెట్టిన స్థలాన్ని 'శివశక్తి'గా నామకరణం చేయడంపై ప్రశ్నించగా అందులో తప్పేంటన్నారు. విక్రమ్ ల్యాండర్ దిగిన చోటుకు శివశక్తి అనే పేరు పెట్టడాన్ని ఆయన సమర్థించారు. శివశక్తి తిరంగా (చంద్రయాన్ 2 క్రాష్ ల్యాండ్ అయిన ప్రదేశానికి పెట్టిన పేరు. రెండు పేర్లు భారతీయతకు చిహ్నమని అన్నారు. జీవితంలో సైన్స్, ఆధ్యాత్మికం రెండు అంశాల పట్ల తనకు ఆసక్తి ఉందని తెలిపారు. అందుకే వివిధ ఆలయాలను సందర్శించడం తోపాటు అనేక గ్రంథాలను చదివి విశ్వంలో మనిషి మనుగడకు ఉన్న నిజమైన అర్థాన్ని కనుగొనేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. చంద్రయాన్-3లో ల్యాండర్, రోవర్ పనితీరు సంతృప్తికరంగా ఉందన్నారు. వాటి నుంచి ఎప్పటికప్పుడు సమాచారం అందుతోందని, రాబోయే రోజుల్లో వివిధ మోడల్లలో ల్యాండర్, రోవర్ పనితీరును పరీక్షించాల్సి ఉందని తెలిపారు. అప్పుడే మెరుగైన ఫలితాలు రాబట్టగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ముంబై ఇండియాపై అందరి దృష్టి



న్యూఢిల్లీ, ఆగస్టు 27 : ఈ నెల 31వ తేదీన ముంబైలో జరిగే మూడో ప్రతిపక్ష భేటీపై రాజకీయ వర్గాల దృష్టి కేంద్రీకృతం అయింది. ఇండియా కూటమి ఎట్టకేలకు ముంబైలో రెండు రోజుల సమావేశాన్ని ఖరారు చేసుకుంది. ఈ భేటీ సందర్భంగానే ఇండియా కూటమి లోగో, 2024 లోక్‌సభ ఎన్నికలకు సీట్ల సర్దుబాట్ల విషయాలపై చర్చ జరుగుతుంది. ఇప్పుడు వెల్లడైన అజెండాతో ఈ విషయాలు స్పష్టం అయ్యాయి. ప్రతిపక్షాలు సంఘటితంగా ఒకే చిహ్నంపై ప్రజల్లోకి వెళ్లడం, అత్యంత జటిలమైన సీట్ల సర్దుబాట్లకు దిగడం ముంబై భేటీలో ప్రధానాంశాలు అవుతాయని అజెండాతో స్పష్టం అయింది. ఇండియా కూటమిలో 26 ప్రతిపక్ష పార్టీలు ఉన్నాయి. ఈ కూటమిలోకి మరిన్ని ప్రాంతీయ పార్టీలు వచ్చి చేరుతాయని భావిస్తున్నారు. బిజెపి శివసేన ప్రభుత్వం అధికారంలో ఉన్న మహారాష్ట్రలో ఎన్సిపి చీలికల రాష్ట్రంలో ప్రతిపక్ష భేటీ జరగడం ప్రధాన విషయంగా మారింది. ఇండియా కూటమిలో మరికొన్ని పార్టీలు వచ్చి చేరుతాయని జెడియు నేత, ప్రతిపక్ష ఐక్యతకు నడుంబిగించిన నితీశ్ కుమార్ పాట్నాలో తెలిపారు. పాట్నాలో తొలిసారి ప్రతిపక్ష భేటీ జరిగేలా చేయడంలో నితీశ్ కీలక పాత్ర పోషించారు. తరువాత కాంగ్రెస్ ప్రాబల్య కర్నాటకలో రెండో భేటీ జరిగింది. ఇప్పుడు ముంబై వేదిక అవుతోంది. కొత్తగా ఏఏ పార్టీలు ఇండియా కూటమిలో చేరుతాయనే విషయాన్ని నితీశ్ వివరించలేదు. దీని గురించి ముంబైలో చెప్పడం జరుగుతుందని, అక్కడ సీట్ల సర్దుబాట్లు, ఎన్నికలకు సమాయత్తం గురించి చర్చించుకుంటామని జెడియు నేత తెలిపారు. సార్వత్రిక ఎన్నికలకు ప్రతిపక్ష వ్యూహాలపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. తన ప్రాధాన్యతకు ఎటువంటి అజెండాలేదని, బిజెపికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలను సంఘటితం చేయడమే తమ ముందున్న ఆలోచన అని నితీశ్ తెలిపారు. ఈశాన్య భారతం నుంచి కొన్ని పార్టీలు ఇండియా కూటమిలో చేరే అవకాశం ఉందని, ముంబై భేటీకి బాధ్యత వహించిన ఉద్ధవ్ థాకరే శివసేన నేత సంజయ్ రౌత్ ముంబైలో తెలిపారు. ముంబై శివార్లలోని గ్రాండ్ హ్యాత్ లగ్జరీ హోటల్లో ఇండియా సమావేశం జరుగుతుంది. దీనికి కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వస్తారని వివరించారు. కాగా కాంగ్రెస్ నేత మిలింద్ దియోరా మాట్లాడుతూ లోక్సభ ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే దాదాపుగా పలు రాష్ట్రాలలో సీట్ల సర్దుబాట్లు జరిగాయని, కొన్ని రాష్ట్రాలకు సంబంధించి జాప్యం జరుగుతోందని అంగీకరించారు. ఈ భేటీ విజయవంతానికి ఎన్సిపి నేత శరద్ పవార్ పట్టుదలతో వ్యవహరిస్తున్నారు. శివసేన (యుబిటి), ఎన్సిపి, కాంగ్రెస్లు ఈ సమావేశ నిర్వహణ విషయాలను ఖరారు చేసేందుకు పలు కమిటీలను ఏర్పాటు చేశాయి. ఒక్కో పార్టీ నుంచి ఇద్దరు నేతల చొప్పున కమిటీల రూపకల్పన జరిగింది.

## బాస్మతి బియ్యం ఎగుమతిపై కేంద్రం కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 27 : బాస్మతి ముసుగులో నిషేధిత సాధారణ బియ్యం ఎగుమతులు జరుగుతున్నట్లు గమనించిన కేంద్ర ప్రభుత్వం వీటి కట్టడికి చర్యలు చేపట్టింది. ప్రస్తుతం నిషేధిత కోటా కింద ఉన్న బాస్మతీయేతన తెల్లబియ్యం ఎగుమతులను నిరోధించడానికి బాస్మతి బియ్యం ఎగుమతులపై అదనపు భద్రతా నిబంధనలను ప్రవేశపెట్టింది. బాస్మతీయేతర తెల్లబియ్యాన్ని తప్పుగా వర్గీకరించి అక్రమ ఎగుమతి చేస్తున్నట్లు విశ్వసనీయ క్షేత్రస్థాయి నివేదికలు అందినట్లు ప్రభుత్వం తాజాగా ఓ ప్రకటనలో వెల్లడించింది. బాస్మతీయేతర తెల్లబియ్యాన్ని హెచ్ఎస్ కోడ్స్ ఆఫ్ పార్బాయిల్ రైస్, బాస్మతి రైస్ కింద ఎగుమతి చేస్తున్న విషయాన్ని గుర్తించినట్లు తెలిపింది. దేశీయంగా ధరలను కట్టడి చేయడానికి, ఆహార భద్రత కోసం గత జులై 20నుంచి బాస్మతీయేతర తెల్లబియ్యం ఎగుమతిని ప్రభుత్వం నిషేధించిన విషయం తెలిసిందే.

# రెవెన్యూశాఖలో అవినీతి నీడలు

- సమయపాలన పాటించని అధికారులు,సిబ్బంది
- ప్రతి పనికో రేటు,పైసలిస్తేనే పనులు
- అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు





వెల్దుర్తి ఆగష్టు 27, మనం న్యూస్ : ఆ కార్యాలయం చుట్టూ ఎంత తిరిగినా పని కాదు. ఎన్నిసార్లు అడిగినా సమాధానం ఉండదు. ఇక్కడ ప్రజల సమస్యలు అనవసరం.కాసులు ఎవరు ఇస్తేవారికీ మాత్రమే సమాధానం దొరుకుతుంది. ఎన్ని అర్జీలు పెట్టినా బుట్టదాఖలే. పనులన్నీ పైసాపైనే నడుస్తున్నాయి.అవినీతిని నిర్మూలించేందుకు ప్రభుత్వాలు ఎన్ని మార్గదర్శకాలు రూపొందిస్తున్నా అవి బూడిదలో పోసిన పన్నీరుఅన్నా చందంగా మారిపోతున్నాయి. ఈ శాఖలో ఉన్న కొందరి బుద్ధి గడ్డి తింటుండడంతో పారదర్శకంగా పని చేస్తున్న ప్రభుత్వాలు నిందలపాలు కావాల్సి వస్తుంది. వెల్దుర్తి తాసీల్దార్ కార్యాలయంలో ఈ తంతు కొనసాగుతుంది. ఇక్కడి సిబ్బందిని సంతప్తి పరిస్తేనే ఫైలు సజావుగా కదులుతుందని చెబుతున్నారు.

### సమయపాలన పాటించని అధికారులు సిబ్బంది...

తహసీల్దార్ కార్యాలయానికి అధికారులు, సిబ్బంది ఉదయం 10.30 గంటలకు హాజరుకావా లి. సమయా నికి ఆ కార్యాలయ తలుపులు మాత్రం తెరుస్తారు. ఆ తరువాత ఒక్కొక్కరుగా ఇష్టమొచ్చిన సమయానికి వ స్తుంటారు. అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించటం లేదని ప్రజ లు చర్చించుకుంటున్నారు. ప్రధా నంగా తహసీల్దార్, ఆర్ఐ, వీఆ ర్వోలు ఎప్పుడు వస్తారో. ఎప్పుడు వెళతారో తెలియదు. దీంతో వివిధ ప నులపై వచ్చిన వారు గంటలు, రోజులు తరపడి పడిగాపులు కాయా ల్సిందే. ముందస్తుగా సమావేశాలు లేదా వీడియో కాన్ఫరెన్స్‌లు ఉం టే ప్రత్యక్షమవుతారు. దీంతో రోజూ ఏదో ఒక పనిపై కార్యాలయానికి వచ్చేవారు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. సాయంత్రం కార్యాలయం పనివేళలు అయ్యాక మాత్రం కొన్ని గంటల పాటు పనిచేస్తుంటారు. ఆ సమయంలో కేవలం అధికారుల అనుమతి ఉన్నవారు మాత్రమే కార్యాలయంలోకి వెళ్లాలి. ఆ సమయంలో తమకు ఆదాయం పనులు చక్కబెట్టుకుంటుంటారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### ప్రతి పనికి ఓ రేటు, పైసలిస్తేనే పని

తహసీల్దార్‌కార్యాలయంలోప్రతీ పనికి రేటు కట్టి వసూళ్లు చేస్తున్నారు. ఇక్కడ పని జరగాలంటేపైసలివ్వడంతోపాటు, పడిగాపులు తప్ప డం లేదని అర్జీదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మ్యుటేషన్, భూమి ఆన్‌లైన్, పాస్ పుస్తకాల మంజూరు, వ్యవసాయ బోర్లకు అనుమతి. ఫ్యామిలి సర్టిఫికెట్స్ ఇలా దేనికైనా రేటు కట్టి వేలకు వేలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ మద్యనే బదిలీపై వచ్చిన ఓ అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఫ్యామిలి సర్టిఫికేట్ కావాలంటే డబ్బులు వసూలు చేస్తున్నారన్న విమర్శలు వున్నాయి. విచారించి చేస్తే ఒకరేటు విచారించకుండా చేస్తే ఇంకో రేటు అని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. పైసలు ఇచ్చినవారికి విచారించవలసిన అవసరం లేకుండానే ఫైల్ పై సంతకాలు అయిపోతాయి. పైసలు ఇవ్వకపోతే కాళ్ళు అరిగేల తిపుకొని ఆర్జీ దారుని సమయం దాటిపోయింది అని రిజెక్ట్ చేసి, వారిని ఇబ్బంది పెడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికి కొం తమంది అధికారులు తమ వైఖరి మార్చుకోకపోవడంతో ప్రభుత్వానికి చెడపేరు వస్తుంది.మరి ఇలాంటి అధికారులపై ఉన్నత అధికారులు చర్య లు తీసుకుంటారు.అంటే అది ప్రశ్నార్థకమే. ప్రజలకు సేవ చేస్తామని ఉ ద్యోగంలోకి వచ్చిన అధికారులు వారి చేస్తున్నది ఏంటోవారి విజ్ఞతకే వదిలేయాలని ప్రజలు అనుకుంటున్నారు. నిర్లక్ష్యపు ధోరణిలో రెవిన్యూ సిబ్బంది. సిపిఐ మండల కార్యదర్శి టీ.కష్ణ వెల్దుర్తి తాసిల్దార్ కార్యాల యంలో అధికారులు, సిబ్బంది వారి తీరు ప్రజల పట్ల నిర్లక్ష్య ధోరణిలో వుంది. రైతులు సర్వేచేయడానికి చలానాల కట్టి నెలలు,నెలలు కార్యాల చుట్టూ తిరుగుతున్న పట్టించుకునే నాథుడే లేడు. సర్వే విషయంపై తాసి ల్దార్ని అడగగా ఎలాంటి సమాధానం ఇవ్వడం లేదు. అలాగే క్యాస్ట్ ఇన్కమ్‌ల కోసం ప్రజలు కార్యాలయం చుట్టూ తిరుగుతున్న సంబంధిత సిబ్బంది వీఆర్వోలు, ఆర్ఐ, ఎప్పుడు వస్తారో, పోతారు అసలు ఉన్నారో లేదో తెలియని పరిస్థితి ఉంది. ఫ్యామిలీ సర్టిఫికెట్‌నా కోసం బాధితులు వెళితేవారి దగ్గర నుండి డబ్బులు ముక్కు వసూలు చేసి వసూలు చేస్తున్నారు. ఈ ధోరణిపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.



## డాక్టర్ రవి కృష్ణకు అంధుల ఆత్మీయ సత్కారం



నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 27. మనం న్యూస్: మదర్ తెరిసా దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం నంద్యాల విజువల్ చాలెంజ్డ్ ఉద్యోగులు మరియు నిరుద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కష్ణకు ఆ త్మీయ సత్కారం చేసారు. విజువల్ చాలెంజ్డ్ ఉద్యోగుల సం ఘం ప్రధాన కార్యదర్శి ఓబులేసు, నిరుద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి లింగస్వామి, రాజశేఖర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ రవి కష్ణ మాట్లాడుతూ అంధుల కోసం ఏ ర్పాటు చేయబోతున్న ప్రత్యేక కంప్యూటర్ శిక్షణ కేంద్రానికి తమవంతు సహకారం అందజేస్తామని అన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరం




నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 27. మనం న్యూస్: నంద్యాల పురపాలక పారిశుద్ధ్య కార్మికుల కోసం పురపాలక వైద్యాధికారి డాక్టర్ అంకిరెడ్డి నిర్వహణలో నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పురపాలక శాఖ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వ హించారు.ఈ సందర్భంగా నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జఫరుల్లా అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి రవికష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కష్ణ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని వారి ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యత సమాజంపై ఉందని అందులో భాగంగా నంద్యాల ఐఎంఏ ఈరోజు వైద్య శిబిరం నిర్వహించడం సంతోషకరమన్నారు.ఈ విధమైన వైద్య శిబిరాలు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించడానికి కాపాడడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు.డాక్టర్ జఫరుల్లా మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ తరపున పట్టణ పారిశుద్ధ్య కార్మికుల కోసం ఈ శిబిరం నిర్వహించడం తమ సామాజిక బాధ్యత అని ఈ విధమైన సేవా కార్యక్రమాలు నంద్యాల వైద్యులు పట్టణంలోనే కాకుండా పలు గిరిజన ప్రాంతాల్లో కూడా నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.డాక్టర్ అంకిరెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు తమ వత్తి నిర్వహణలో భాగంగా కొన్ని ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న విషయాన్ని గమనించి ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.దాదాపు 20 మంది పైగా వివిధ స్పెషాలిటీ రంగానికి చెందిన వైద్యులు 300 మంది పైగా పారిశుద్ధ్య కార్మికుల్ని పరీక్షించి అవసరమైనటువంటి ఈసీజీ పరీక్షలు చేసి వైద్య సలహాలు ఇవ్వడమే కాకుండా 20వేల రూపాయల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జఫరుల్లా,డాక్టర్ చంద్రశేఖర్, గుండె వైద్య నిపుణులు డాక్టర్ మురళీకష్ణ, జనరల్ సర్జరీ నిపుణురాలు డాక్టర్ షబ్నం,స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ నర్మదా, డాక్టర్ అనూష, బీపీ షుగర్ నిపుణులు డాక్టర్ హేమంత్, డాక్టర్ రాజ్ కుమార్,చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ కౌశిక్, మూత్రపిండ వ్యాధి నిపుణులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, చెవి ముక్కు గొంతు నిపుణులు డాక్టర్ రోహిత్, పురపాలక వైద్యురాలు డాక్టర్ సుధా, డాక్టర్ రాజ శేఖర్,వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో పురపాలక సూపర్ వైజర్ లక్ష్మి నారాయణ, శానిటరీ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మూడురోజుల పాటు భక్తుల సంఖ్య పెంపు



మహానంది, ఆగస్టు 27, మనంన్యూస్: మహానంది పుణ్యక్షేత్రంలో భక్తులకోసం నిత్యాన్నదానంలో మూడు రోజుల పాటు వంద మందికి పెంచినట్లు శ్రీశైల నియోజకవర్గ పు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. ఆదివారం సతి సమేతంగా మహానందికి వచ్చారు. వీరికి ఆలయ ముఖమండపం వద్ద చైర్మన్ కొమ్మా మహేశ్వర రెడ్డి, ఈ ఓ చంద్రశేఖర రెడ్డి, వేద పండితులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోపూజ నిర్వహించారు. ఆలయ ఆనవాయితీ ప్రకారం కళ్యాణమండపంలో శిల్పా దంపతులను ఆశీర్వదించి స్వామివార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రావణమాసం కావడంతో శనివారం నుండి సోమవారం వరకు 2వందల నుండి 3వందల మంది భక్తులకు అన్నదానం చేయడం జరుగుతుందన్నారు. ఆయన వెంట ఎంపిపి బుడ్డారెడ్డి యశశ్విని,జెడ్ పి టిసి మహేశ్వర రెడ్డి,సర్పంచ్ చలం చలం శిరీష, శరబారెడ్డి,కొండా మధుసూదన రెడ్డి, అశోక్ రెడ్డి,కందుల రఘురామిరెడ్డి,పాలక మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


## హాకీ సంఘం కృషితో ధ్యాన్ చంద్ విగ్రహం

- హాకీ కర్నూల్ కమిటీ సభ్యుల కృషి



కర్నూలు, ఆగస్టు 27, మనం న్యూస్ : ఒలంపిక్ సంఘంతో ధ్యాన్ చంద్ విగ్రహం సాధ్యమైందని ,హాకీ కర్నూల్ ప్రధాన కార్యదర్శి దాసరి సు ధీర్ తెలిపారు. ఒలంపిక్ సంఘం అధ్యక్షులు రామాం జనేయులు, గతంల డిఎస్ ఏపీ ఈ ఓగ పని చేసిన, మల్లి కార్జున,గారు, నాగరాజ ,నాయుడు, గారు, హాకీ అ సోసియేషన్ వారి సమన్వ యంతో ధ్యాన్చంద్ విగ్రహం స్టేడియం నందు ఉండుటకు, ప్రస్తుతమున్న సి ఈఓ రమణ గారు కషిచేసి, 29 వతారీఖున ప్రారంభవించే,విగ్రహం అన్ని క్రీడా సంఘాలకు కతజ్ఞత తెలుపుతున్నాం.

## స్విమ్మింగ్ పోటీలు ప్రారంభం



కర్నూలు, ఆగస్టు 27, మనం న్యూస్: జాతీయ క్రీడా దినో త్సవం సందర్భంగా స్థానిక వీకర్ సెక్షన్ కాలనీలోని ఉల్చాల రోడ్డులో ఉన్న లాస్య సిమ్మింగ్ పూల్‌లో అంతర్ పాఠశాలల బాలబాలికల స్విమ్మింగ్ పోటీలను జిల్లా ఒలంపిక్ సంగం అధ్యక్షులు బి. రామాంజనేయులు లాంచనంగా ప్రారంభించారు. సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్విమ్మింగ్ పూల్ మేనేజింగ్ డైరెక్టర్ మదన్మోహన్ ఈవెంట్ ఆర్గనైజర్ గఫూర్ తదితరులు పాల్గొని పోటీలను పర్యవేక్షించారు.

## వైభవంగా జరిగిన మాత శక్తి సమ్మేళనం






కర్నూలు, ఆగస్టు 27, మనం న్యూస్ : విశ్వహిందూ పరిషత్ మాతశక్తి – దుర్గవాహిని జిల్లా విభాగం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11:00 గం.లకు రెవెన్యూ కాలనీలోని భరతమాత మందిర ప్రాంగణంలో మాతశక్తి సమ్మేళనం 128 మంది మహిళలు, యువతులు అత్యంత వైభవంగా జరిగింది. జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభమైన ఈ కార్యక్రమం లో ప్రధాన వక్తగా పాల్గొన్న తెలుగు పండితులు,ఉపాధ్యాయురాలు శ్రీమతి కర్నాటి చంద్రమౌళిని మాట్లాడుతూ నేటి సమాజంలో దుర్భరమైన హిందూ స్త్రీల పరిస్థితి దాని ఎదుర్కోవడానికి హిందూ స్త్రీలందరూ సంఘటితమై ఈ పరిస్థితులను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.ఇంకా మాట్లాడుతూ పూర్వం మన మహిళలు సనాతన హిందూ సంప్రదాయాలను,సంస్కతిని తు.చ. తప్పకుండా పాటించారని అందువల్లే వారు శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థితిలో ఉండేవారని కారణం ఎటువంటి రుగ్మతులకైన రోగాలకైనా వంటింట్లో ఉండే దినుసులతోనే ఔషధాన్ని తయారుచేసి వాడేవారు అలాగే కుటుంబం యొక్క సంప్రదాయం ప్రకారం వచ్చే పండుగలు నోములు వ్రతాలను కుటుంబంలో ఉన్న అందరూ సామూహికంగా నిర్వహించడం వల్ల వ్యక్తుల మధ్య, కుటుంబాల మధ్య ఉన్న చిన్న చిన్నవిభేదాలు పండుగలు సందర్భంగా కలిసిమెలిసి ఉండడం వల్ల తుడిచిపెట్టుకొని పోయేవని, అలాగే నిత్యం దంచడం, రుబ్బడం, బట్టలుతకటం, దూరం నుంచి నీటిని తీసుకొని రావటం ఇంట్లో బండలు తుడవడం లాంటి కార్యక్రమాలు చేయడం వల్ల శరీరంలోని అన్ని అవయవాలు కదిలి వ్యాయామం చేరకుండానే గట్టి కండరాలు ఎముకలు ఉండేవి దానికి తగినట్టుగా ఎటువంటి పురుగుమందులు వాళ్లని పంటలు వాటి నుంచి వచ్చిన అన్ని చిరుధాన్యాలను తినడం వల్ల శక్తి అద్భుతంగా ఉండేది. కానీ మారిన పరిస్థితుల వల్ల సామాజిక మార్పుల వల్ల అనేక సౌకర్యాలు లభించడంతో చెయ్యడానికి పనికి పని లేక ఊబకాయం పెరిగి చిన్న వయసులోనే మోకాళ్ళ నొప్పులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నాం దీనిని నివారించాలంటే ప్రతి రోజు ఉదయం కనీసం ఆరగంట సూర్య నమస్కారాలు కాసేప ధ్యానం లాంటివి చేసుకొని ఆరోగ్యకరమైన వస్తువులను, పదార్థాలను తింటూ మన జీవనాన్ని సుఖమయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో మెజారిటీగా ఉన్న హిందువులపై జరుగుతున్న అత్యాచారాలను, అన్యాయాలను ప్రశ్నించడానికి కూడా నిర్లక్ష్యం వహిస్తున్న హిందూ సమాజాన్ని తట్టి లేపాల్సిన సమయం ఆసన్నమైంది. హిందూ స్త్రీలపై జరిగే అత్యాచారాలు అన్యాయాలను రాజకీయ నాయకులూ కూడా శీతకన్నుతో చూస్తున్న సందర్భాలు మనకు కోకొల్లలు, మరి ఇలా మనం నిరంతరం దీనిని భరించాల్సిందేనా ....??? లేదు దీన్ని ఎదుర్కోవడానికి అందరం కూడా సంఘటితమై ఎక్కడ ఏ సమస్య హిందూ స్త్రీలకు అమ్మాయిలకు వచ్చిన మనందరం గొంతు కలిపి గట్టిగా ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. దీనికోసం మాతమూర్తులందరూ విశ్వ హిందూ పరిషత్ మాతశక్తి విభాగంలో చేయాలని యువతులతో దుర్గా వాహిని విభాగంలో చేయాలన్నారు. అంతకుముందు విశ్వహిందూ పరిషత్ మాతశక్తి రాష్ట్ర కన్వీనర్ శ్రీమతి సాదీకర్ గౌరి మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ 1964 సంవత్సరంలో ముంబైలోని సందీపని అనే శ్రీ చిన్మయ మిషన్ ఆశ్రమంలో ఆశ్రమంలో స్వామి చిన్మయానంద , మైసూర్ మహారాజా చామరాజ వడయార్, రాష్ట్రీయ స్వయంసేవక్ ద్వితీయ సర్సంఘచాలక్ శ్రీ గురూజీ గార్ల ఆధ్వర్యంలో శ్రీకష్ణ జన్మాష్టమి రోజున ప్రారంభించబడినది. అలాగే మాతశక్తి – దుర్గావాహిని విభాగాలు కూడా 1984వ సంవత్సరంలో ప్రారంభించబడ్డాయని నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా సుమారు ఐదు లక్షల మంది మాత శక్తి దుర్గా వాహిని కార్యకర్తలు సమాజంలో ధర్మం కోసం దేశం కోసం పని చేస్తున్నారని తెలియజేశారు. మరో ప్రధాన వక్త స్వామిని సుప్రీమానందమాతాజీ మాట్లాడుతూ మన ఇతిహాస పురాణాలలో స్త్రీలకు అత్యంత ప్రాధాన్యం ఉన్నదని పరమతస్తులు చెప్పినట్టుగా హిందూ ధర్మంలో స్త్రీల అణిచివేత ధోరణి లేదని దీనికి ఉదాహరణగా సతి అనసూయ, సతీ సావిత్రి, సీత మండోదరి, సులోచన, లాంటి ఎందరో మహా పతివ్రతలు తమ అత్యద్భుతమైన పాతివ్రత్య మహిమతో దేవాది దేవతలను ఎదిరించే స్థాయిలోనే ఉన్నారని దీనిని బట్టి స్త్రీ శక్తి ఎంత మెన్నతమైందో తెలుసుకోవచ్చని ఎంతటి మహానుభావుడైన ఒక తల్లికి పుట్టాల్సిందేనని నవ మాసాలు పోసి కన్న ఆ తల్లి యొక్క జీవితం ధన్యమని అలా పుట్టిన పిల్లలు తమ జీవనాన్ని ఉన్నత స్థితిలో కొనసాగిస్తే అత్యంత సంతోషించేది ఆ తల్లే అని తెలియజేశారు. వాసవి కాలేజ్ పూర్వపు ఉన్నత విద్యా అధ్యాపకురాలైన శ్రీమతి పార్వతీ దేవి మాట్లాడుతూ ఏ ఇంట్లో అయినా పిల్లలకు సంస్కతి, సంప్రదాయాలు సంస్కారాలు నేర్పించాల్సింది తల్లిదండ్రులని వారి నిర్లక్ష్యం లేదా సమయాభావం కారణంగా పిల్లలు తప్పుదోవ పడుతున్నారని దీన్ని తప్పుగా అనుకోవద్దని తల్లిదండ్రులు కొంత లక్ష్యం వహించి తమ తమ సమయాన్ని కేటాయించి పిల్లలను సరైన దారిలో నడిపించాలని సూచించారు. ఈ మొత్తం కార్యక్రమాన్ని జిల్లా మాతశక్తి కన్వీనర్ శ్రీమతి రాధిక నిర్వహించారు. సమారోప్ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నంది రెడ్డి సాయి రెడ్డిమాట్లాడుతూ ఇంతటి అద్భుతమైన కార్యక్రమాన్ని ఇంతమంది మాతమూర్తులను కలిపి ఈ నిర్వహించిన కర్నూలు జిల్లా మాత శక్తి దుర్గా – వాహిని కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ నగర అధ్యక్షులు టిసి మద్దిలేటి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి సందడి మహేష్, రాష్ట్ర సాహకోశాధికారి గూడా సుబ్రహ్మణ్యం, బజరంగ్దళ్ రాష్ట్ర కన్వీనర్ ప్రతాపరెడ్డి, రాష్ట్ర ధర్మ ప్రసాద్ కన్వీనర్ ఏ.వీ. ప్రసాద్, బజరంగ్దళ్ విభాగ్ సంయోజక్ నీలి నరసింహ, విశ్వహిందూ పరిషత్తు జిల్లా కార్యదర్శి మాళిగి భాను ప్రకాష్ జిల్లా కోశాధికారి అయోధ్య శ్రీనివాసరెడ్డి, నగర ఉపాధ్యక్షులు కష్ణ పరమాత్మ, నగర మాత శక్తి సంయోజక శ్రీమతి భార్గవి నగరదుర్గవాహిని సంయోజక శ్రీమతి సింధూర శ్రీవాణి, శ్రీ రామాలయ ప్రఖండ అధ్యక్ష, కార్యదర్శి, మాతశక్తి, సంయోజక సహ సంయోజిక లైన వెంకటేశ్వర్లు, గిరిబాబు, రాధాదేవి, శిరీష గారలు, ఇంకా వివిధ ప్రఖండలలో నుండి మాతశక్తి కార్యకర్తలు అశేష హిందూ సమాజంలోని మాతమూర్తులు పాల్గొన్నారు.

## బాస్కెట్‌బాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్సీ ఇక్బాల్ హుస్సేన్

- జాతీయ క్రీడా దినోత్సవ సంబరాలు



కర్నూలు, ఆగస్టు 27, మనం న్యూస్ : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో ని ర్వహించిన అంతర్ పాఠశాలల బాస్కెట్బాల్ పోటీలను ఎమ్మె ల్సీ డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్, న్యాయవాది శ్రీధర్ రెడ్డిలు కలసి లాంఛనంగా ప్రారంభించారు. ఆదివారం బీ. కాంప్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సెల్ ఫోన్లకు దూరంగా ఉండి, శారీరక శ్రమ గల ఆటలను ఆడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఇటువంటి క్రీడల ద్వారా ఆరోగ్యం పెంపొం దింటుందని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరం బాస్కె ట్బాల్ వేసి పోటీలను లాంచనంగా ప్రారంభించారు ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సం ఘం అధ్యక్షులు రామాంజనేయులు, బాస్కెట్బాల్ అసోసి యే షన్ ప్రతినిధి దాదా బాషా, క్రీడా సంఘ ప్రతినిధులు నాగ ర త్నమయ్య, కొండపోగు చిన్న సుంకన్న తదితర వ్యాయామ ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం సాఫీగా జరిగేలా చూడాలి



కర్నూలు ఆగస్టు 27మనం న్యూస్ : మరికొద్ది రోజుల్లో రానున్న వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జనంపై కర్నూలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన నిమజ్జనం అంటేనే నీటితో కూడుకున్నదన్నారు. ప్రస్తుతం కె.సి కెనాల్ లో ఒక చుక్క నీరు లేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాద్ తర్వాత అంత వైభవంగా కర్నూలు నగరంలోనే వినాయక నిమజ్జనం జరుగుతుందన్నారు. కె.సి కెనాల్ లో నీరు లేకపోవడంతో కర్నూల్లో కొలువుదీరే వేలాది వినాయకుని విగ్రహాలు నిమజ్జనం చేయడం ఎలా అన్న ఆందోళన భక్తుల్లో నెలకొందన్నారు. అధికారులు ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలన్నారు. అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి కె.సి కెనాల్ కు నీరు విడుదల చేయించుకొని నిమజ్జనం సాఫీగా జరిగేట్లు చూడాలని భరత్ చెప్పారు. లేదంటే ప్రజల నుండి తీవ్ర నిరసన వ్యక్తం అవుతుందన్నారు.

## రైఫిల్ షూటింగ్ పోటీలు ప్రారంభం



కర్నూలు ఆగస్టు 27. మనం న్యూస్: స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఆర్కే అకాడమీలో అంతర్ పాఠశాలల రైఫిల్ షూటింగ్ పోటీలను ఇలా వెయిట్ లిఫ్టింగ్ అధ్యక్షులు తుకారాం లాంచనంగా ప్రారంభించారు.సందర్భంగా తుకారా మాట్లాడుతూ ఏకాగ్రత రైఫిల్స్ షూటింగ్లో రాణించడంలో అవసరం ఉందన్నారు. రైఫిల్ క్రీడాకారులు విద్యా ఉద్యోగ అవకాశాలను పెంపొందించినందుకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్కే రైఫిల్ షూటింగ్ అకాడమీ రవికుమార్ క్రీడా సంఘు ప్రతినిధులు షేక్షావలి తదితరులు పాల్గొని క్రీడాకారులను చాలానంతో అభినందించారు.

## పవర్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించిన సీఈఓ రమణ



కర్నూలు ఆగస్టు 27 .మనం న్యూస్ : జాతీయ క్రీడా దినోత్సవం సంబరాల్లో భాగంగా అంతర్ పాఠశాలల పవర్ లిఫ్టింగ్ పోటీలను ఆదివారం నాడు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సీఈవో రమణ లాంచనంగా ప్రారంభించారు.పవర్ లిఫ్టింగ్ అలాగే వెయిట్ లిఫ్టింగ్లకు సంబదించిన అది నా తన పరికరాలు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఇటువంటి పరికరాల ద్వారా జిల్లాకు క్రీడాకారులు మంచి పేరు తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘు అధ్యక్షుడు రామాంజనేయులు పవర్ లిఫ్టింగ్ కార్యదర్శి వేణుగోపాలు ,డీఎస్సీ కోచ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభ్యున్నతికి పాటు పడాలి



కల్లూరు ఆగస్టు 27. మనం న్యూస్ : సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యున్నతికి పాటు పడాలని వైయస్ఆర్ సిపి నాయకులకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, నగర మేయర్ బి.వై. రామయ్య సూచించారు. ఆదివారం మేయర్ క్యాంపు కార్యాలయంలో పార్టీ కమిటీల ఏర్పాటుపై కర్నూలు నియోజకవర్గ ద్వితీయ శ్రేణి నాయకులతో బి.వై. రామయ్య చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు మరో 8 నెలలే మిగిలి ఉన్న ఈ తరుణంలో నూతన కమిటీల పనితీరు చాలా కీలకంగా మారనుందన్నారు. దీన్ని దష్టిలో ఉంచుకుని అందరూ క్షేత్రస్థాయిలో సమన్వయంతో ప్రభుత్వ ప్రజారంజక పాలనను ప్రజలకు వివరిస్తూ, ప్రతిపక్షాల తీరును ఎప్పటికప్పుడు ఎండగట్టాలని కోరారు. ఎన్నడూ లేనన్ని పదవులు సష్టించి, అన్ని వర్గాల అభ్యున్నతికి వైయస్ జగన్ ప్రభుత్వం కషి చేసిందన్నారు. కష్టపడ్డవారిని గుర్తించి న్యాయం చేసే ఏకైక పార్టీ వైయస్ఆర్ సిపినే అన్నారు. ఇంకా కష్టపడ్డా వాళ్ళు ఎవరైనా ఉంటే కచ్చితంగా న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో సి.హెచ్. మద్దయ్య, ఆదిమోహన్ రెడ్డి, శ్రీరాములు, రైల్వే ప్రసాద్, దేవుపూజ ధనుంజయ ఆచారి, రవిగౌడ్, బత్తుల లక్ష్మీకాంతయ్య, భాస్కర్ రెడ్డి, శ్రీను, బంగారు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంపై పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన సదస్సు




నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 27. మనం న్యూస్: నంద్యాల జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ శ్రీ మనజీర్ జిలాని సామున్ ఆదేశాలతో నంద్యాల పట్టణ శివారులోని వైస్సార్ నగర్ నందు గల కస్తూర్బా పాఠశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ప్రభుత్వ ఉపాధ్యాయులు మద్దిలేటి ఆధ్వర్యంలో రక్తదానము, పర్యావరణము, పచ్చదనం- పరిశుభ్రత తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి కల్పించడం జరిగిందని రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా ప్రిన్సిపాల్ రమా రెడ్డి, రెడ్ క్రాస్ లైఫ్ మెంబర్స్ ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆంజనేయులు, నూర్ భాషా, రెడ్ క్రాస్ డిఎఫ్ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థుల సహకారంతో మద్దిలేటి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మద్దిలేటి గారు మాట్లాడుతూ రక్తదానం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అలాగే రక్తదానంపై ఉండే అపోహలు, అనుమానాలు మన కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తొలగించి రక్తదాన ఉద్యమానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.అలాగే ప్రతి ఒక్కరు పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటాలని పచ్చదనం పరిశుభ్రతకు తోడ్పడాలని పర్యావరణ పరి రక్షణ కోసం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలలో కళాశాలలో కార్యక్రమాలు ఏర్పాటుకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అధికారుల సహకారంతో పటిష్ట ప్రణాళికను తయారుచేసే ఆలోచనలో ఉన్నామని తెలియజేశారు.

# విధుల్లో అలసత్వం వహించినందుకు సస్పెన్షన్

- షోకాజ్ నోటీసులు జారీ
- మున్సిపల్ కమిషనర్ షోకాజ్ నోటీస్ జారీ
- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



నంద్యాల ప్రతినిధి, ఆగస్టు 27. మనం న్యూస్: నంద్యాల పట్టణంలోని వార్డు సచివాలయాల్లో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ గైరు హాజరైన ఇద్దరు వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేయడంతో పాటు మరో ముగ్గురికి షోకాజ్ నోటీసులు జారీ చేశామని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కాలంలో తాను గ్రామ, వార్డు సచివాల యాల తనిఖీ సమయంలో సచివాలయాల్లోని సిబ్బంది విధులకు ఆల స్యంగా హాజరు కావడంతో పాటు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాల్సిన స్పందన కార్యక్రమంపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరు గమనించడమైందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న నేప థ్యంలో సచివాలయ సిబ్బంది స్పందన కార్యక్రమాన్ని తీవ్ర నిర్లక్ష్యం చే స్తూ మొక్కుబడి రీతిలో వ్యవహరించడం జరుగుతోందన్నారు.ఈ ఈ క్రమంలో భాగంగా ఈనెల 21 నుండి 26 వరకు వారం రోజులపాటు ప్రతిరోజు నిర్వహించాల్సిన స్పందన కార్యక్రమంలో హాజరు శాతాన్ని పరిగణలోకి తీసుకోవడం జరిగిందన్నారు. స్పందన కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన బాధ్యత వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలదే అయినప్పటి కీ గైర్హాజరై విధులలో అలసత్వం వహించిన ఇద్దరు సెక్రటరీలను సస్పెండ్ చేయడంతో పాటు ముగ్గురు సెక్రటరీలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. ఇందులో నంద్యాల పట్టణంలోని లలిత నగర్ సచివాలయ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ టి.బాబావలి, సలీం నగర్ సచివాలయ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ ఎం. సుధాకర్ రెడ్డిల హాజరు సరిగా లేకపోవడంతో సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామని కలెక్టర్ తెలి పారు.అలాగే జగజ్జనని నగర్ సచివాలయ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ ఎస్. అజమతుల్లా, నూనెపల్లి హరిజనవాడ సచివాలయ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ ఎన్. నారాయణ, వైఎస్సార్ నగర్ సచివాలయ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ కె. జస్వంత్ బాబులకు సంజాయిషీ నిమిత్తం షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.సచివాలయ వెబ్సైట్ లోని అందుబాటులో ఉన్న ఆన్లైన్ నివేదికల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయం సిబ్బంది తరచూ గైర్హాజరవుతున్నారని, సమయానికి రావడం లేదని. గత ఆరు నెలల కాలంలో సంబంధిత సచివాలయాల్లో ఒకసారి కూడా తనిఖీ చేయకపోవడం, స్పందన ఫిర్యాదులను ఎస్ఎల్ఏ సమయంలో పరిష్కరించక పోవడం,ఏపి సేవ పోర్టల్కు సంబంధించిన 21 సేవలు ఎస్ఎల్ఏ దాటి పెండింగ్లో ఉన్న కారణంగా సంజాయిషీ కోరుతూ సి. రవి చంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్, నంద్యాల వారికి షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## శివాలయ నిర్మాణాన్ని పూరించిన పురుషోత్తముడు



ఆదోని ఆగస్టు 27. మనం న్యూస్ : పుట్టింది ఏ గ్రామమైన యవ్వనం పెరిగే కొద్దీ ఉద్యోగం, వ్యాపార రంగాలలో ఆర్థికంగా బలపడుతూ పట్టణాలలో, నగరాలలో స్థిరపడుతుంటారు. అప్పుడప్పుడు శుభకార్యాలకు,పలు కార్యక్రమాలకు చుట్టము చూపులై సొంత గ్రామానికి వచ్చి పోవడం,చిన్ననాటి జ్ఞాపకాలను నెమరి వేసుకోవడం ప్రతి ఒక్కరికి సర్వసాధారణమే.అయితే మండలంలోని అలసంద గుత్తి గ్రామానికి చెందిన కీరిశేషులు పెద్ద సోమిరెడ్డి,కీర్తిశేషులు లక్ష్మమ్మ దంపతుల రెండవ కుమారుడు పురుషోత్తమ రెడ్డి ఇంటర్మీడియట్ చదివే సమయంలో గ్రామం వదిలి వ్యాపార రంగాలపై ప్రత్యేక దష్టి పెట్టి తన మేధస్సుతో ఆర్థికంగా అభివద్ధి చెందడంతో వందలాదిమందికి ఉపాధి కల్పించడం తన నైజంగా మలుచుకున్నారు. పుట్టిన గ్రామం మట్టి వాసన, పీల్చుకున్న గాలి ఎన్నటికీ మర్చలేమని గ్రామానికి ఏదైనా మంచి చేయాలన్న తాపత్రయం తనలో ఎప్పటికీ యాచిస్తూనే ఉండేదేమో కానీ,గ్రామ ప్రజలు గతంలో ఏ సహాయం కోరకపోవడంతో ఆయన సందర్భం కోసం వేచి చూస్తూ వచ్చారు. గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీ చౌడేశ్వరి దేవి,సోమేశ్వర స్వామీల దేవాలయానికి సంబంధించిన ఓచిన్న కార్యక్రమానికి చందా (ఆర్థిక)సహాయం చేయాలంటూ గ్రామ కొందరు పెద్దలు పురుషోత్తం రెడ్డిని కోరారు. నేను ఆవార్థికంగా బాగా ఉన్నానంటే నా తల్లిదండ్రుల ఆశీర్వాదం, చౌడేశ్వరి దేవి,సోమేశ్వర స్వామిల దీవెనలు సంపూర్ణంగా ఉన్నాయని,నేను పుట్టిన నేల రుణం తీర్చుకునేందుకు ఏదైనా చిర స్థాయిగా నిలిచిపోయే కార్యక్రమాన్ని చేపట్టేందుకు నేను సిద్ధంగా ఉన్నానని గ్రామ పెద్దలకు భరోసా ఇచ్చారు. శివాలయం కాలం చెల్లింది నూతన ఆలయ నిర్మాణాన్ని చేపట్టమని గ్రామ పెద్దలు కోరిన తక్షణమే సానుకూలంగా స్పందిస్తూ రూ.,20 లక్షల ఎస్టిమేషన్ వేసి భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రస్తుతం శివాలయ నిర్మాణం పూర్తయ్యేసరికి ఎస్టిమేషన్ మించి(ఐదు అంచులు) కోటి రూపాయలు ఇంచుమించు ఖర్చుచేసి విస్తీర్ణమైన మైదానంలో రాతి శిలాలతో నిర్మాణం చేపట్టిన శివాలయం ఎంతగానో ఆకట్టుకుంటుంది.గ్రామ ప్రజలు పురుషోత్తమ రెడ్డికి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేస్తూ, పురుషోత్తమ రెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటామని గ్రామ పెద్దలు చెప్పుకొచ్చారు.నేడే శివాలయ ప్రారంభోత్సవం నూతనంగా నిర్మాణం చేపట్టిన శివాలయం నేడే ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. శివాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాల కాంతులతో, మామిడి తోరణాలతో, టెంకాయ పీచు పందిరి మధ్య వేద పండితుల మె నామాలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా శివాలయ ప్రారంభోత్సవం జరగనుంది. ఇందులో భాగంగానే గ్రామ నడిబొడ్డున చావడి దగ్గర ఉన్న పాత బొడ్డురాయి స్థానంలో కొత్త బొడ్డు రాయి నిర్మాణం చేపట్టాలని గ్రామ పెద్దలు నిర్ణయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెట్టునుంటి ఆడపడుచులు పుట్టింటికి రావడం నూతన దుస్తులు ధరించి ఒడిబియ్యంతో వెళ్లి నూతనంగా నిర్మాణం చేపట్టిన పార్వతీ,పరమేశ్వరుల స్వాములవిగ్రహాలను దర్శించుకోవడం జరుగుతుంది. శివాలయ,బొడ్రాయి నిర్మాణానికి మూడు రోజులపాటు వినాయక పూజ మొదలుకొని వివిధ రకాల పూజ కార్యక్రమాలను వేద పండితుల మంత్రాల మధ్య నిర్వహించారు.నేడు గ్రామంలో ఒక్క ఇల్లు కూడా అగ్గి వెలిగించరాదని శివాలయం దగ్గరనే భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామ ఆడపడుచులు, బంధువులు పెద్దలు సద్వినియోగం చేసుకొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆలయ నిర్మాణ కర్త పురుషోత్తం రెడ్డి కోరారు.

# సిపిఐ బస్సు యాత్ర జయప్రదం

- నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి పిలుపు



కర్నూలు ఆగస్టు 27. మనం న్యూస్ : దేశాన్ని రక్షించుకుందాం రాష్ట్రాన్ని కాపాడుకుందాం అన్న నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో ఈనెల 17వ తేదీన ప్రారంభమైన సిపిఐ ప్రచార జాత బస్సు యాత్ర సెప్టెంబర్ 1 వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు నంద్యాల చెక్ పోస్ట్ చేరుకుంటుందని ఈ బస్సు యాత్రకు కర్నూలు నగర పార్టీ ఆధ్వర్యంలో స్వాగతం పలికి జిల్లా పరిషత్ నుండి దాదాపుగా వెయ్యి మంది కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించి అనంతరం పాత బస్టాండ్లో అంబేద్కర్ విగ్రహం దగ్గర బహిరంగ సభ ఉంటుందని ఈ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ కే రావకష్ణ గారు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు జేవి సత్యనారాయణమూర్తి ముప్పాళ్ళ నాగేశ్వరరావు సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఓబులేష్ సచివాలయం ఉద్యోగుల రాష్ట్ర గౌరవాధ్యక్షులు జి ఈశ్వరయ్య హాజరవుతున్నారు ఈ సభను జయప్రదం చేయాలని ఆదివారం ఉదయం 11 గంటలకు19వ వార్డులోని ఎద్దుల ఈశ్వర్ రెడ్డి నగర్ శాఖ సమావేశం జరిగినది. ఈ సమావేశానికి అధ్యక్షులుగా శాఖ కార్యదర్శి మల్లేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన నగరం కార్యదర్శి పి రామకష్ణారెడ్డి నగర సభ్యులు కుమార్ పాల్గొని వారు మాట్లాడుతూ దేశాన్ని రక్షించుకుందాం కాపాడుకుందాం విశాఖ ఉక్కు పరిశ్రమలు ప్రైవేట్ పురం కాకుండా కాపాడుకుందాం ప్రభుత్వం రంగ సంస్థలను ప్రైవేటు ప్రైవేటు కరణ కాకుండా కాపాడుకుందాం అన్న నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర జరుగుతున్నది కావున నగరానికి వస్తున్న సందర్భంగా నగరంలోని సమస్యలపై బస్సు యాత్ర కార్యక్రమంలో రాష్ట్ర నాయకుల దష్టికి తీసుకెపరిష్కరించాలనికి మన పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేద్దామని నగరంలో ఉన్న ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని అండర్ డ్రైనేజీ సిస్టాన్ని నిర్మాణం చేపటాలని .కర్నూల్ నగర ప్రజలకు దాహార్తిని తీర్చే దాని కోసం మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు తక్షణమే నిర్మాణం చేయాలని హంద్రీ నది పరివాహక ప్రాంతాలు వరదకు గురి కాకుండా వరద నివారణ గోడను నిర్మించాలని పలు సమస్యలపై కర్నూల్ నగరంలోని పాత బస్టాండ్లో జరుగుతున్న గొప్ప బహిరంగ సభను జయప్రదం చేయాలని శాఖ సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శాఖ సహాయ కార్యదర్శి రాజశేఖర్ మహిళా సమాఖ్య నగర అధ్యక్షురాలు శ్రావణి మహిళా నాయకులు పావని సు. దాదేవి స్వప్న నాగలక్ష్మి అక్క పూల ముసలమ్మ గిరి రాజశేఖర్ పాండు భాష సురేంద్ర రవి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం వాల్ పోస్టర్లు విడుదల



జూపాడుబంగ్లా, ఆగస్టు 27 (మనం న్యూస్) : చార్జీల పెంపును వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 1 వ తేదీ గ్రామ సచివాలయాల ముందు ,నాలుగో తేదీ మండల కార్యాలయం ముందు ధర్నాలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు పిలుపునిచ్చారు, ఆదివారం జూపాడుబంగ్లా మండల కేంద్రంలో సిపిఎం ప్రజాసంఘాల నాయకులు టినరసింహ, ఆకుల రాము, వేల్పుల ఏసన్న, కటార్ల శివ, జిలింగన్న, వెంకటేశ్వర్లు గౌడ్, బుడ్డ వెంకటస్వామి తదితరులతో కలిసి గోడ వాల్ పోస్టర్ను విడుదల చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రములోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నారని వాటి మూలంగా నిరుద్యోగం 25 శాతానికి పెరిగిందని ,ప్రభుత్వ రంగంలో లక్షలాది పోస్టులు ఖాళీగా ఉన్న భర్తీ చేయకుండా నిరుద్యోగులతో చెలగాటమాడుతున్నారని వారి ఆరోపించారు ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి పెట్రోల్, డీజలు ,వంటగ్యాస్, విద్యుత్ చార్జీలు ,ఆర్టీసీ చార్జీలు ,నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆరోపించారు, ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో చేసిన మొక్కజొన్న ,కంది, పత్తి ,తదితర పంటలు సకాలంలో వర్షాలు లేక దెబ్బతిన్నాయని రైతులను ఆదుకునేందుకు ఎకరాకు 50 వేల రూపాయలు పంట నష్టపరిహారం చెల్లించాలని, బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు .సమస్యల పరిష్కారం కోసం ఈ నెల ఒకటి వ తేదీ గ్రామ సచివాలయం ముందు నాలుగో తేదీ మండల కార్యాలయం ముందు ఆందోళన చేపట్టాలని పిలుపునిచ్చారు.

## జనసైనికులకు క్రియాశీలక సభ్యత కిట్లు పంపిణీ



నంద్యాల ప్రతినిధి, ఆగస్ట్ 27 మనం న్యూస్: నంద్యాల జిల్లా జనసేన నాయకులు పిడతల సుధాకర్ జనసైనికులకు క్రియాశీలక సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పార్టీలు ప్రభుత్వంలోకి వచ్చాక తమ కార్యకర్తలకు, నాయకులకు భరోసా ఇస్తుందని కానీ జనసేన పార్టీ మాత్రం తమ నాయకులకు, కార్యకర్తలకు ప్రమాదం జరిగిన , ప్రమాదవశాత్తు ఏమైనా జరిగిన ముందస్తు భరోసా ఇస్తుందని తెలిపారు. ప్రమాదం జరుగుతే 50 వేలు, మరణిస్తే 5 లక్షలు బీమా చేస్తుందని తెలిపారు. ప్రతి పవన్ కళ్యాణ్ అభిమాని ఆయన నటించే సినిమాల కోసమే కాకుండా, పార్టీ కోసం తమ వంతు ఒకరోజు జీతం జనసేన పార్టీ కోసం చెల్లించాలని తన అభిమానులకు ,కార్యకర్తలకు, నాయకులకు జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. దాదాపు 1000 మందికి పైగా సభ్యత కిట్లను పంపిణీ చే శామని, ప్రతి ఒక్క జనసేన నాయకుడు తమ వీధిలో గ్రామా ల్లో పట్టణాలలో ఉండే ఓటర్లను చైతన్యవంతులుగా చేయాలని జనసేన నాయకులు పిడతల సుధాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో రవి, సందీప్ సురేష్ సాయి తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.


## వైఎస్సార్ సెంటినరీ హాలులో 'జగనన్నకు చెబుదాం - స్పందన'

- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



నంద్యాల ప్రతినిధి,ఆగస్టు 27. మనం న్యూస్: ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ సోమవారం (28-08-23) నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో వినూత్న తరహాలో ''జగనన్నకు చెబుదాం - స్పందన'' కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమానికి ఆగస్టు 28 వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా ''జగనన్నకు చెబుదాం - స్పందన'' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


## అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



మహానంది, ఆగస్టు 27. మనం న్యూస్: మహానంది పంచాయతీలో పలు అభివద్ధి కార్యక్రమాలను శ్రీశైలనియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ప్రధాన రహదారి నుండి ఈశ్వర్ నగర్లోకి వెళ్లేందుకు దాదాపు 20 లక్షల రూపాయల తోసీసీ రోడ్డును ఏర్పాటు చేశారు. అలాగే గ్రామానికి చెందిన జమాల్ నూతనంగా నిర్మించిన ఎస్విఆర్ కల్యాణ మండపంను ప్రారంభించారు. మహానంది పరిసర ప్రాంతాల్లో ఇంత మంచి కళ్యాణ మండపం నిర్మించడం ఎంతో మంచిదన్నారు. ఆయన వెంట నియోజకవర్గపు సమన్వయ కర్త భువనేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్ జయసింహారెడ్డి, బగ్గి వీరారెడ్డి, భూమా సుబ్బరామయ్య, స్వామిరెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## కారు యాక్సిడెంట్‌లో మాజీ ఒలింపియన్ దుర్మరణం



ఒలింపియన్, ప్రొఫెషనల్ ఫిగర్ స్కేటర్ అలెగ్జాండ్రియా పాల్ దుర్మరణం పాలైంది. కెనడాలో మంగళవారం జరిగిన కారు ప్రమాదంలో ఆమె ప్రాణాలు కోల్పోయింది. టొరంటో పట్టణానికి 112 కిలోమీటర్ల దూరంలో ఈ దుర్ఘటన జరిగింది. నిర్మాణ దశలో ఉన్న టౌన్ షిప్ నుంచి రోడ్డు మీదకు వచ్చిన ఒక పెద్ద ట్రక్కు అదుపు తప్పి ఏడు వాహనాలను ఢీ కొట్టింది. అందులో అలెగ్రాండ్రియా నడుపుతున్న కారు కూడా ఉంది. ఆ సమయంలో కారులో ఆమె, పది నెలల కొడుకు ఉన్నాడు. అయితే.. అలెగ్జాండ్రియా అక్కడిక్కడే ప్రాణాలు విడిచింది. ఈ ప్రమాదంలో ఆమె కొడుకు మాత్రం సరక్షితంగా బయటపడ్డాడు. అలెగ్జాండ్రియా తన భర్త మిచెల్ ఇస్లాంతో కలిసి కెనడా తరఫున 2014 వింటర్ ఒలింపిక్స్‌లో పాల్గొంది. మికస్డ్ ఐస్ డాన్స్ పోటీల్లో వీళ్లు 18వ స్థానంలో నిలిచారు. వీళ్లిద్దరికి 2009 నుంచే పరిచయం ఉంది. జంటగా స్కేటింగ్ ప్రాక్టీస్ చేసేవాళ్లు. పలు వేదికలపైన ఎన్నో అవార్డులు అందుకున్నారు. మనసులు కలవడంతో 2021లో పెళ్లితో ఒక్కటయ్యారు. దాంతో, స్కేటింగ్కు వీడ్కోలు పలికిన అలెగ్రాండ్రియా జ్యూరిస్ డాక్టర్ డిగ్రీ సంపాదించింది. నిరుడే ఈ జంటకు పండంటి బాబు పుట్టాడు. అంతా మంచిగా జరుగుతున్న సమయంలో ట్రక్కు రూపంలో మృత్యువు అలెగ్జాండ్రియాను కబలించింది. ఉజ్వల భవిష్యత్తు ఉన్న ఆమె31 ఏళ్లకే కన్నుమూయడం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నారు.

## భారత రీలే జట్టు సరికొత్త రికార్డు..

### తొలిసారి ఫైనల్‌లో అడుగుపెట్టింది

బుడాపెస్ట్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌లో భారత రీలే జట్టు సంచలనం సృష్టించింది. ఆసియా కప్ రికార్డును తిరగరాస్తూ తొలిసారి ఫైనల్లో అడుగుపెట్టింది. శనివారం జరిగిన 4400 పురుషుల రీలే పోటీల్లో జమైకా, బ్రిటన్ జట్లను వెనక్కి నెట్టేసి మరీ భారత్ రెండో స్థానంలో నిలిచింది. మహమ్మద్ అనస్ యహియా, అమోజ్ జాకబ్, మహమ్మద్ అజ్మల్ వరియథోడి, రాజేశ్ రమేశ్‌లతో కూడాని బృందం చరత్ర సృష్టించింది. చిరుతల్లా పరుగెత్తిన వీళ్లు అద్భుతాన్ని ఆవిష్కరించారు. కేవలం 2 నిమిషాల 59.05 సెకన్లలో టార్గెట్ లైన్ దాటారు. అమెరికా రీలే జట్టు 2 నిమిషాల 58.47 సెకన్లలో ఫినిషింగ్ లైన్ దాటింది. భారత రీలే చరిత్రలో ఇది మర్చిపోలేని రోజు అని చెప్పాలి. ఆసియా కప్లో వీళ్లు మూడు నిమిషాల్లో లక్ష్యాన్ని చేరారు. రీలే పరుగులో భారత జట్టు ప్రదర్శనకు అభిమానులే కాదు తోటి అథ్లెట్లు కూడా ఫిదా అయ్యారు. అమెరికాకు చెందిన జస్టిన్ రాబిన్సన్ అయితే తాను నమ్మలేకపోయానని అన్నాడు. 'ఫైనల్ పోరులో నా శక్తిని ఉపయోగంచాలనే ఆలోచనతో ఉన్నా. కానీ, ఒక్కసారిగా నా వెనకాల ఎవరో వేగంగా పరుగెత్తుకు వస్తున్నారని తెలుసుకున్నా. అతను భారతీయుడనే సంగతి నాకు తెలియదు. వాళ్లు పరుగెత్తడం చూసి నిజంగా విస్తుపోయాను' అని రాబిన్సన్ తెలిపాడు.

## టెన్నిస్ కోర్టులో ఫుట్‌బాల్..

## అభిమానులను ఫిదా చేసిన టాప్ సీడ్స్



వాళ్లిద్దరూ వరల్డ్ నంబర్ 1 టెన్నిస్ ప్లేయర్స్. రాకెట్ అందుకున్నారంటే ప్రత్యర్థులను చిత్తు చేసేంత వరకు విశ్రమించరు. అలాంటిది ఈ ఇద్దరూ టెన్నిస్ కోర్టులో జాలీగా ఫుట్బాల్ ఆడారు. తమ ఫుట్బాల్ నైపుణ్యంతో ఫ్యాన్స్ను ఫిదా చేశారు. ఇంతకు వాళ్లు సాకర్ ఎందుకు ఆడారో తెలుసా..? యూఎస్ ఓపెన్ టోర్నీ ప్రారంభానికి ముందు ఆర్థర్ అషే కిడ్స్ డే నిర్వహించడం ఆనవాయితీ. ఈసారి కిడ్స్ డేలో పురుషుల సింగిల్స్ టాప్ సీడ్ కార్లోస్ అల్కరాజ్, మహిళల సింగిల్స్ నంబర్ 1 ఇగా స్వియటెక్.. ఇద్దరూ తమ సాకర్ నైపుణ్యం ప్రదర్శించారు. వీళ్లు ఫుట్బాల్ ఆడుతున్న వీడియోను యూఎస్ ఓపెన్ నిర్వాహకలు సోషల్మీడియాలో పెట్టారు. అందులో అల్కరాజ్ పెనాల్టీ స్టయిల్ కిక్, హెడర్ గోల్తో ఆకట్టుకున్నాడు. స్వియాటెక్ కూడా అతడికి ధీటుగా ఫుట్బాల్ ఆడి ప్రేక్షకులను అలరించింది. ఆగస్టు 28 నుంచి యూఎస్ ఓపెన్ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ టోర్నీ విజేతలు టాప్ సీడ్స్గా బరిలోకి దిగడం 2019 తర్వాత ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈమధ్యే వింబుల్డన్ ట్రోఫీ గెలిచిన అల్కరాజ్ యూఎస్ ఓప్పె కన్నేశాడు. నిరుడు ఇక్కడే స్పెయిన్ సంచలనం తొలి గ్రాండ్ స్లామ్ అందుకున్నాడు. దాంతో, ఈసారి కూడా ట్రోఫీని ముద్దాడాలనే పట్టుదలతో ఉన్నాడు. అయితే.. అతడికి రెండో సీడ్ నొవాక్ జకోవిచ్‌తో గట్టి పోటీ ఎదురు కానుంది. వారం క్రితం జరిగిన సిన్సినాటి ఓపెన్ ఫైనల్లో జకో, అల్కరాజ్ను చిత్తు చేశాడు. దాంతో, ఈ టోర్నీలో ఎవరు పైచేయి సాధిస్తారు? అనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు స్వియాటెక్ సూపర్ ఫామ్లో ఉంది. నిరుడు యూఎస్ ఓపెన్ చాంపియన్ అయిన ఆమె మళ్లీ ట్రోఫీ సాధించాలనే పట్టుదలతో ఉంది. ఈ సీజన్లో పోలాండ్ స్టార్ మూడు టైటిళ్లు ఖాతాలో వేసుకుంది. మాంట్రియల్, సిన్సినాటీ ఓపెన్లో అద్భుత ఆట తీరుతో ప్రత్యర్థులకు హెచ్చరికలు పంపింది.

## ఆరు రోజుల్లో దాయాదుల పోరు..

- గెలుపు ఎవరిదో చెప్పిన పాక్ ఓపెనర్

టీ20 వరల్డ్ కప్ తర్వాత భారత్, పాకిస్తాన్ మొదటిసారి ఆసియా కప్‌లో తలపడనున్నాయి. దాంతో, సెప్టెంబర్ 2న జరిగే ఈ మ్యాచ్పైనే అందరి కళ్లన్నీ నిలిచాయి. అంతేకాదు చిరకాల ప్రత్యర్థుల సమరంలో విజయం ఎవరిది? అనే చర్చలు జోరందుకున్నాయి. తాజాగా ఈ హై ఓల్టేజ్ మ్యాచ్పై పాక్ వికెట్కీపర్, ఓపెనర్ మహ్మద్ రిజ్వాన్ స్పందించాడు. ఈ మ్యాచ్లో ఒత్తిడిని తట్టుకున్న జట్టే విజయం సాధిస్తుందని ఈ విధ్వంసక బ్యాటర్ చెప్పేశాడు. స్టార్ స్పోర్ట్స్ ఇంటర్వ్యూలో మాట్లాడిన రిజ్వాన్ రెండు జట్లకు గెలిచే అవకాశాలు సమానంగా ఉన్నాయని అన్నాడు. 'భారత్ ఒక మంచి జట్టు. మాది కూడా మంచి టీమ్. టీమిండియాతో పాటు మాకు కూడా కొన్ని బలాలు, బలహీనతలు ఉన్నాయి. ప్రపంచం మొత్తం ఆసక్తిగా ఎదురు చూసే ఈ మ్యాచ్లో ఎంతో ఒత్తడి ఉంటుంది. అయితే.. స్టార్ ఆటగాడికి, మామూలుగా అంతర్జాతీయ మ్యాచ్లు ఆడే వాళ్లకు ఉండే పెద్ద తేడా అనుభవం. అందుకని ఎవరైతే ఒత్తిడికి తలొగ్గరో వాళ్లనే విజయం వరిస్తుంది' అని రిజ్వాన్ వెల్లడించాడు. ఆసియా కప్ ఆగస్టు 30న షురూ కానుంది. అయితే.. సెప్టెంబర్ 2న భారత్, పాకిస్థాన్ తలపడనున్నాయి. నిరుడు ఆసియా కప్‌లో ఇరుజట్లు చెరొక విజయం సాధించాయి. ఈసారి ఎలాంటి ఫలితం రానుంది? అనేది అభిమానుల్లో ఆసక్తి రేపుతోంది. భారత్, పాక్ జట్లు వన్డే ఫార్మాట్లో ఢీ కొని మూడేళ్లు దాటింది. 2019 వరల్ కప్ చివరిసారి దాయాదులు ఎదురుపడ్డాయి. ఆ మ్యాచ్లో పాక్ 89 పరుగుల తేడాతో ఓడిపోయింది. 2022లో ఆస్ట్రేలియా ఆతిథ్యం ఇచ్చిన టీ20 వరల్ కప్లో ఇండియా, పాక్ మరోసారి తలపడ్డాయి. ఆ మ్యాచ్లో విరాట్ కోహ్లీ(82 నాటౌట్) విశ్వరూపం ప్రదర్శించడంతో ఇండియా గెలుపొందింది.



## వైష్ణవికి క్రేజీ ఆఫర్లు..!

హృదయ కాలేయం ఫేం సాయిరాజేశ్ దర్శకత్వం వహించిన చిత్రం బేబి . ఈ చిత్రంలో టైటిల్ రోల్లో మెరిసి సూపర్ క్రేజ్ సంపాదించింది విజయవాడ సుందరి వైష్ణవి చైతన్య . బేబి ప్రాజెక్ట్‌లో తన పాత్రలో జీవించేసి.. మెగాస్టార్ చిరంజీవి లాంటి లెజెండరీ యాక్టరే స్వయంగా తనను సహజనటి జయసుధతో పోల్చే స్థాయికి చేరుకొని.. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. బేబి వైష్ణవి చైతన్య కెరీర్‌ను మలుపు తిప్పిందనడంలో ఎలాంటి సందేహం లేదు. బేబి సినిమాతో అగ్రదర్శక నిర్మాతల దృష్టిని ఆకర్షించిన ఈ భామ ఖాతాలో బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లు వచ్చి చేరాయన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్లో రౌండప్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం వైష్ణవి చైతన్య మూడు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్న వార్త ఒకటి ఫిలింనగర్ సర్కిల్లో చక్కర్లు కొడుతోంది. ఈ మూడు సినిమాలు యువ హీరోలతో చేయనుండగా.. ప్రస్తుతం చర్చల దశలో ఉన్నాయని, దీనిపై అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని టాక్ నడుస్తోంది. బేబి ప్రస్తుతం ఆహాలో స్ట్రీమింగ్ అవుతోంది. వైష్ణవి చైతన్య మరి నెక్ట్స్ ఎలాంటి కథలతో ప్రేక్షకుల ముందుకొస్తుందనేది చూడాలంటున్నారు మూవీ లవర్స్.

## హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో కళ్యాణ్‌రామ్ కొత్త సినిమా?




రిజల్ట్ సంగతి పక్కన పెట్టేస్తే.. కళ్యాణ్ రామ్ ఎప్పుడూ వినూత్న కథలకు పెద్దపీఠ వేస్తుంటాడు. ప్రేక్షకులకు ఎప్పటికప్పుడేడు సరికొత్త థియేటర్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేందుకు తాపత్రపడుతుంటాడు. ఈ క్రమంలోనే డిఫెరెంట్ సినిమా చేస్తూ తనకంటూ ఓ యూనిక్ను క్రియేట్ చేసుకున్నాడు. ఇక ఎన్నో ఏళ్ల తర్వాత బింబిసారతో మాస్సీవ్ కంబ్యాక్ ఇచ్చిన కళ్యాణ్‌రామ్ అదే ఊపును అమిగోస్‌తో కంటిన్యూ చేయలేకపోయాడు. కమర్షియల్‌గా ఈ సినిమా పెద్దగా ఆడకపోయినా.. కళ్యాణ్ రామ్ స్క్రిప్ట్ సెలక్షన్‌ను, ఆయన నటనకు మంచి మార్కులు పడ్డాయి. ప్రస్తుతం ఈ నటుడు డెవిల్ అనే పాన్ ఇండియా సినిమా చేస్తున్నాడు. ఇప్పటికే రిలీజైన గ్లింప్స్ ఓ రేంజ్లో ఆకట్టుకుంది. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమా తర్వాత కళ్యాణ్ రామ్ ఓ హార్రర్ కన్సెప్ట్ సినిమా చేయబోతున్నాడట. ఇప్పటికే కథా చర్చలు కూడా ముగిసాయట. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే పట్టాలెక్కనుంది. ఇక ఈ సినిమాలో హార్రర్ను మాములుగా చూపించరని ఇన్సైడ్ టాక్. సినిమా చూస్తున్నంత సేపే వణికి పోతామని, భయం కట్టలు తెంచుకోని వస్తుందని సమాచారం.

## మెరిసే తారలదే రూపం.. నీ రూపం అపురూపం..

మనం సినిమా manamcinema

బిగ్‌బాస్ షోతో సూపర్ క్రేజ్ సంపాదించిన అతికొద్ది మంది భామల్లో టాప్లో ఉంటుంది దివి వైద్య. సిల్వర్ స్క్రీన్ అయినా, సోషల్ మీడియా అయినా కండ్లతో మాయ చేస్తూ.. కనువిందు చేస్తుంటుంది. మోడల్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఈ హైదరాబాదీ ముద్దుగుమ్మ నెట్టింట చాలా చురుకుగా ఉంటుందని తెలిసిందే. ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫొటోలను షేర్ చేస్తూ.. నెటిజన్లకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంటుంది. ఈ బ్యూటీ తాజాగా.. మెరిసే తారలదే రూపం.. విరిసే పూవులదే రూపం.. మనసున కొలువై మమతల నెలవై.. వెలసిన దేవిది ఈ రూపం.. నా కన్నులు చూడని రూపం. గుడిలో దేవత ప్రతిరూపం.. నీ రూపం అపురూపం.. అంటూ సిరివెన్నెల రాసిన పాటను మరోసారి గుర్తుకు తెస్తోంది. ట్రెండీ దుస్తుల్లో మెరిసిపోతూ నెట్టింట సెగలు పుట్టించే దివి తాజాగా యూ టర్న్ తీసుకుంది. ఈ సారి పల్లెదనం ఉట్టి పడేలా విలేజ్ గాళ్‌గా మారిపోయింది. బంధాలై పెనవేయు వయసుకు అందాలే దాసోహమనగా.. అస్తమించే సూర్యుడితో రోజులు లెక్కపెట్టుకుంటూ.. నీ రాకకై ఎదురుచూస్తూ.. నే నీకోసం చేస్తున్న నిరీక్షణ.. అంటూ దివి పోస్ట్ చేసిన ఫొటోలు.. దివి నుంచి భువికి తారక దిగొచ్చిందా అన్నట్టుగా కనిపిస్తూ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. 2019లో మహర్షి సినిమాలో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మెరిసిన దివి.. ఆ తర్వాత మెగాస్టార్ చిరంజీవి నటించిన గాడ్‌ఫాదర్లో కీలక పాత్రలో మెరిసింది.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidu pet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.